brown book

మాయలమాలోకం

(మాయలమాలోకం - పెళ్లికంట్రోలు
అనే రెండు ప్రదర్శనాలు)

భమిడిపాటి కామేశ్వరరావు

రు 1/-

పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కో
సరస్వతీపవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

మొదటి ముద్రణం.
జనవరి 1950

హెచ్చరిక

[illegible] వినోదం నిమిత్తమైనాసరే, లేక సొమ్ము వసూలు చేసు[illegible]నే నిమిత్తమైనాసరే, ఈ ప్రదర్శనాలలో ఏదైనా సభఎదట [illegible] ప్రతి సంఘం వారున్నూ, ముందుగానే, గ్రంథకర్తగారి లిఖితానుమతి పొందక పోవడం కాపీరైట్ చట్ట ప్రకారం [illegible] నేరం గనక, ఆసంగతి గమనించి లిఖితానుమతి పొందిన తరువాతనే ఆడుకోవాలి.

భమిడిపాటి కామేశ్వరరావు
రాజమండ్రి

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Nageswara Rao
For Addepally & Co, Educational Publishers
Order No 5610/1950

రంగం-1

(ఒకపేట. దిగాలుతో వే.బా, వెనకాల నిశ్చింతగా తలు ఫులూ R F నించి వస్తారు.)

వే — గారూ! నేను గృహస్థాశ్రమం పుచ్చుకున్నది మొన్న మొన్ననే. నా ఇష్టం చొప్పున ఒకపిల్లని పెళ్ళిచేసుకుని నే తెచ్చుకుంటే, తమరు శాస్త్రప్రకారం మరోపిల్లని వెతికి నాకోసం తెచ్చారు గారు, మావాళ్ళు గారు! ... చిక్కేమరి, ఎల్లావో గారి! (R F లోకి చూసి) తలుపులూ!

త — ఏమయ్యా!

వే — నువ్వు [illegible] నెప్పులోనా!

త — ఓహో నెప్పులోనే

వే — మావాళ్ళు వచ్చేస్తున్నారని?

త — వచ్చేస్తున్నారని.

వే — ఈ ఉపాయాన్ని?

త — ఈ ఉపాయాన్ని

వే — నా [illegible] చేసెయ్యడానికి!

త — చేసెయ్యడానికి.

వే — [illegible] కూతురికిచ్చి?

త — ఇచ్చి.

వే — ఈ అవస్థాను ఎక్కుతుందో ఒకమీద ఈ ఊరోస్తుందని?

త — వస్తోందని.

వే — వివాహం నిమిత్తం?

త — వివాహం నిమిత్తం.

వే — ఈసంగతి మానాన్న మాబాబయ్యకి ఉత్తరం రాశారు?

త — ఉత్తరం రాశారు.

వే — ఇక్కడి మనచర్యలన్నీ అప్పుడే మాబాబయ్యకి తెలుసునంటావ్ ?

త — ఓ, తెలుసునంటాను.

వే — నాకర్మం కాలా! నువ్వు కాస్త కణికి బుణిగీ మాటేనా ఆడరా! ముక్కముక్క, చొప్పునే నీనోట్లోంచి పెల్లగించనుట్రా ముల్లుపైకి తీసినట్టు — ఒక్కొక్క మాటేనూ!

త — మీరు ప్రతీ అక్షరమూ జ్ఞాపకం చేస్తే, అల్లాంటప్పుడు నేను ఇంకా నోరు చేసుకోవడం ఎందుకటా?

వే — (కోపంగా) కాస్తసలహా చెప్పరా, ఈ [illegible] వ్యాపారంలో!

త — [illegible]! నా [illegible] వనా? నేనే [illegible] సలహాచెప్పాలని అనుకుంటున్నాను. (అని బుర్రగోక్కుంటాడు.)

వే — వెళ్ళగానే తెలుస్తుంది మానాన్న వచ్చే వ్యవహారమనేది, నాకొంప తీస్తుంది.

త — నా కొంపా తవ్వింది.

వే — ఇక్కడ మనం జరిపినసంగతి మానాన్న వినడం తోటే, నా మీద చీవాట్ల వర్షం కురిపిస్తాడు.

త — చీవాట్లవర్షంతో తెమిత్తే చాలాఅదృష్టం, దులిపి పారెయ్యొచ్చు. నాబాధ అదికాదు. మీరుచేసిన అడివిపన్లకి, నా మీద దెబ్బలవర్షం కురుస్తుంది. అందుకు కాసుగోవాలి నేను.

వే — అయ్యో! ఎన్ని అడ్డంకులొచ్చాయి! ఇవి ఎల్లా తొలగడం?

త — మొదట్లోనే ఉండకూడదూ మీకీమాత్రం బుద్ధీ!

వే— బాబూ, నన్ను చంపకు, నీ బుద్ధిలేని మాటలతో.

త — బాబూ, నన్ను చంపకండి, మీ బుద్ధిలేనిపన్లతో.

వే — అయ్యో, దైవమా! ఏమిటి గతినాకు? ఏం ఎత్తు వెయ్యను? ఏదారి పట్టను?

త — [L F కేసిచూస్తూ] అదుగోనండి, మాలోకం వస్తున్నాడు!

మా — (L F నుంచి నిర్లక్ష్యంగా వచ్చి) ఏమండీ వేణు గారు, కుశలమా? ఏరా తెలుపులూ!

వే — (నిట్టూర్పు విడుస్తాడు)

త — (ఊరుకుంటాడు)

మా—ఆఁ. ఏమిటి గ్రంథం? అసలేమిటి? ఉన్నచిక్కేమిటీ? మీరిద్దరూకూడా చెరో దివాలారకంగానూ కనిపిస్తారే!

వే — ఏం చెప్పను మాలోకం! నా ఆశ లడుగంటాయి, నా పని అయిపోయింది. నాఅంత దౌర్భాగ్యు డుండడు.

మా — ఎప్పణ్ణించీ? మొదణ్ణించీనా, ఇటీవలాండీ? అరెరే, అల్లా ఎల్లా జరిగిందీ?

వే — అల్లాయితే నువ్వు నా విషయం విన్నేలేదూ?

మా — అబ్బే!

వే — మానాన్న, గరటయ్యగారితో కలిసి ఇక్కడికి వచ్చేస్తున్నారుట. నాకు వివాహం చేసేస్తార్ట.

మా — చేసెయ్యనీండీ! ఇందులో మీరు భయపడడానికేముంది, లేనిపోనిదీ! ఇతడు భయపడడానికి అసలేముందీ వివాహం మీకైనప్పుడూ!

వే — అయ్యో, మాలోకమూ, నువ్వెరగవ్, చాలా కారణం ఉంది.

మా — ఆకారణం త్వరలో నేను ఎరుగుండేటట్టు చెయ్యడం మీలోఉంది. బాధలోవాళ్లని ఓదార్చడం నాస్వభావం. అందులోనూ చిక్కుల్లోఉన్న యువకుల్ని చూస్తూంటే నాకు నిద్రే ఉండదు.

వే — ఆహా మాలోకం! నువ్వు మంచి చక్కని మాలో కానివి! ఏదో ఇంద్రజాలం లేవదీసి, ఏదో పన్నాగం పన్ని, నా చిక్కులోంచి నన్ను విడదీశావా, జన్మజన్మలకీ నీ ఋణాన్ని పడి ఉంటాను.

మా — నిజం చెప్పేస్తున్నాను. ఎత్తులు వెయ్యడంలోనూ మాయలు పన్నడంలోనూ నాఅంతవాడు లేడు, నాకంటె పైవాడు అసలుండడు. కాని,......ఈమధ్య అల్లాంటివన్నీ

మానేశానండీ! ఒకానొకరికీ నాకూ పట్టింపొచ్చింది, ఒక విషయంలో.

వే — అల్లానా, మాలోకం, ఏవిషయంలో?

మా — ఒక గొప్ప విషయంలో, నేనూ న్యాయదేవతా దెబ్బలాడుకున్నాం.

వే — న్యాయదేవతా, నువ్వూనా?

మా — మరే, మాకు చిన్న పేచీ వచ్చింది.

వే — నీకూ న్యాయదేవతకీనా? నాకు బోధపడటంలేదు.

మా — బోధపడితే మీరు మరోకలాఉండేవారు. న్యాయదేవత నన్ను చాలా అగౌరవపరిచింది. ఈకాలంలో కృతజ్ఞతలు ఎక్కడ చచ్చాయీ! అంత అగౌరవం......

వే — ఖైదా?

మా — అబ్బే, అటువంటి అగౌరవం నాకెప్పుడైతే జరిగిపోయిందో, ఆ తరవాత నించి నేను ఎవరికీ ఏమీ సాయం చెయ్యడం మానుకున్నాను. అయినా సరే లెండి, మీ గోష్ఠప్తంగా కానీండి, చెబుతాను.

వే — (సకిలించి గొంతిక సర్దుకుని) రెండునెల్లదాకా వెనక్కి రాం అని, నాన్నగారూ గరటయ్యగారూ కలిసి ఉమ్మడి పని మీద ఓడెక్కి వెళ్లారు. ఎరుగుదువా?

మా — ఆ.

వే — అప్పణ్ణించీ ఈ తలుపులు నాకు సాయంగా ఉన్నాడు, గరటయ్యగారి అబ్బాయి—బాచికి నువ్వు ఆసరాగా ఉన్నావు.

మా — అవును, నేను బాచిగారిని అంట కాగి ఉండి వారికి అమోఘంగా ఉపచరిస్తున్నాను, ఈ తలుపులు మీాకు ఏం జేస్తున్నాడో గాని!

వే — త్వరలోనే, బాచి, ఒక కోయపిల్లమీాద మనసు పోయాడు.

మా — ఆ సంగతి నాకూ కొంచెం తెలుసులెండి.

వే — ఆపళంగా, ఏమైందనుకున్నావ్, మాలోకం! బాచీ నేనూ బాల్యస్నేహితులంకాదూ, ఆపిల్లని చూడ్డానికి అతడు నన్నూ లాక్కెళ్లాడు. చూశాను. ఉందీ! సంసారి పక్షంగా ఉంది. అంతేగాని, అర్థ రంభా, తిలోత్తమాలాగ లేదు. అయితేం, బాచి ఏమంటాడో తెలుసా? ఆ అమ్మాయి అప్సరస అంటాడు. మరోవిషయమే మాట్లాడ్డు. అంత ప్రభగా, అంత నేవళికంగా, అంత అందంగా, అంత తెలివితేటలతో భూమ్మీాద మరెవరూ లేరంటాడు. నామనసుకి అల్లా తోచదాయిరి. నీ మనసుకి అల్లాయెందుకుతోచటంలేదని బాచి నన్ను తెగతిట్లు! దివ్యప్రేమ మానవరూపందాల్చి అల్లా ఉంటూన్నప్పుడు తగినంత గ్రహింపు నాకు లేకపోయిన కారణంచేత నాకళ్లు పోయాయనీ, నాచెవులు పూడాయనీ, నా ముక్కు ముక్కలైందనీకూడా అతడు అనేశాడు.

మా — మిమ్మల్ని అల్లా ఆయన అనడంలో ఆశ్చర్యమేమిటండీ, యెవరేనా అనచ్చూ! ఆయన బాధ నే పడతాను లెండి, మీా విషయంలోకి రండి.

వే — అబ్బ, విషయంలోకి వస్తూంటేనే, తొందర పడు తావేం! ఒకనాడు ఆ అమ్మాయిని చూడడానికి ఓ పెద్ద వీధంట వెడుతూన్నాం. (సంతోషంతో) వెడుతూంటే ఏమైందీ? ఒక చోట చిన్న సందుంది. ఆసందులో...

మా — నాకు పనుంగి, మీరు త్వరగా కానీండి.

వే — ఆ. ఆసందులో ఒక ఇల్లుంది. ఏడుపులు వినిపిస్తున్నాయి. బాచీ నేనూ ఆగలేక ఇంట్లోకి వెళ్లాం. చిన్నగది... ..ఇంత! ఓముసిల్ది ఆనలించేసింది. ఓ దాసీదీ ఓ అమ్మాయీ ఏడుస్తు న్నారు. ఇక (జాలితో) ఆ అమ్మాయి......తన కన్నీళ్లల్లో కరిగిపోయి ఉన్నట్టు కనిపించింది. ఆదృశ్యం ఎవరికేనాసరే ఏడు పొచ్చేట్టుంది.

మా — మీరు చెప్పడంతో ఇప్పుడు ఇక్కడ నాకే ఏడు పొస్తూంటేనె!

వే — ప్రపంచంలో కొందరూ......

మా — అబ్బ, ముందు మీమాట చెప్పండీ తరవాత కదండీ ప్రపంచం!

వే — చెబుతున్నా! నే అనబోయేది ఏమిటంటే, ప్రపం చంలో కొందరు స్త్రీలు వేషంవేసుగుని అలంకరించుగుంటేగాని అందంగా ఉండరు. ఏది! ..కాని, ఆ పిల్ల వేషాడంబరం లేక పోయినా, సహజసౌందర్యం చిమ్ముతూ ఉంది.

మా — ఓహో! అల్లాచెప్పండి మరీ, నాకు బోధపడు తోంది, కొంచం కొంచం.

వే — ఆస్థితిలో గనక, మాలోకం, నువ్వు, ఆపిల్లని, చూసుంటే, స్వామీ, ఎంతమెచ్చుగుని, వర్ణించి, ఉండేవాడ వనుకున్నావ్ ?

మా — ఓ! సందేహమేమిటీ! ఆపిల్లని చూసుండి వర్ణించి ఉంటే నాకు కవిత్వమైనా చేతైపోయి ఉండేది! అసలు యిప్పుడు కూడా నాకళ్లకి కట్టినట్టు ఆవిడ సౌందర్యం చెల రేగి పోతోంది, మీప్రజ్ఞ ధర్మమా అని.

వే — అందులోనూ, మాలోకం, నువ్వు గమనించావో లేదో, కొందరు కొందరు ఏడిచేటప్పుడు, వాళ్ల మొహాలు ఏడి సినట్టుంటాయి. కాని, ఆ అమ్మాయి ఏడుపులో సైతమూ ఒయ్యారం ఒలికిపోయిందంటే నమ్ము.

మా — అవునవును. నాకా ఒయ్యారం కనిపిస్తోంది. అదుగో అదుగో (అని కళ్ళుమూసి నిదానిస్తాడు).

వే — అందరికీ అప్పుడు ఏడుపొచ్చింది. 'అమ్మా' అంటూ ఆ ముసిలావిడమీదపడి ఆ అమ్మాయి ఇంకా మనోహరంగా రాగాలెట్టింది. ప్రతీవాళ్ళ హృదయమూ ఇలా చెమ్మెట్టి కలి చేసిన ట్లయింది.

మా — ప్రతీవాళ్ళూ అంటే తమరే అని వ్యాఖ్యానం గావును! తమరు ఆ పిల్లని ప్రేమించారు గావును!

వే — నే నన్నమాటేమిటి, ఎంత అడివి మృగం అంటివాడు కూడా ప్రేమిస్తాడు.

మా — మరోపని లేనప్పుడు చస్తాడా ఏమిటి లేకపోతే!

కాని, మీరు మీ వృత్తాంతంయొక్క పర్యవసానం చచ్చినా తేలనివ్వకుండా ఉన్నారు.

వే — ఆ అమ్మాయిని సమాధాయించి మేం వచ్చేశాం. బాచిని అడిగితే ఏమన్నాడో విన్నావా ఆ పిల్ల ఓమోస్తరుగా ఉంది, అన్నాడు. ఇల్లా ఉంటాయి స్నేహాలు! అంతనిర్దయగా అతడున్నందుకు ఈ విషయం అతన్తో మాట్టాడ్డం మానేశాను. అప్పణ్ణించీ నాకు చాలా ధైర్యంగా ఉంది.

త — (వేణుతో) స్వామీ, మీకు దణ్ణం, ఈ క్రమాన్ని మీరు చెప్పారంటే, భళ్ళున తెల్లార్నేనా తెల్లారుతుందిగాని, మన బాధేమిటో మీరు తేల్చరు, చిక్కేముటో ఈయనకి తెలి యదు. అసలు ముక్క నాస్తా నే ఊదేస్తాను, మీరు గుక్కతిప్పు కోండి (మాలోకంతో) మాలోకం! అప్పణ్ణించీ ఈయనకి మతో యింది. ఆ అమ్మాయిని సమాదాయించడానికంటూ వెళ్ళడమూ అక్కడ మకాం వెయ్యడమూ మొదలెట్టారు. దాసీది ఈయన్ని అవతలికి పొమ్మంది ఈయన బతిమాలుకుని, ప్రార్థించి కాళ్ళమీద పడ్డారు. ఆ పిల్లా గొప్ప వంశంలోదేట. పెళ్ళాడితే తప్ప అటు రావద్దని దాసీది షరతు పెట్టింది. ఈయన బుర్రచించుకుని, తర్కించి, వితర్కించి, ఆలోచించి, యోచించి ఎలాగో నిశ్చయానికి వచ్చారు. సరి ఇంతెందుకూ, మూడు రోజులకిందట ఆ పిల్లని ఈయన పెళ్ళిఆడేశారు, తీరిపోయింది.

మా — సరిసరి! పెళ్ళి ఆడేవేశారూ, ఇంకేం, మరి చిక్కేముందీ?

త — చిక్కా చిక్కున్నరా! ఈయన పెళ్ళాడేసిన సంగతి వీరి పింతండ్రికి తెలిసిపోయింది. ఈ సందడిలో రెండునెల్లదాకా రారనుకున్న తండ్రిగారు లుఘుంగున వచ్చిపడడం, ఆయన కీ సంగతి తెలియక, తన స్నేహితుడి రెండో భార్య తాలూకు ఒకపిల్లని ఈయనకి ఇదుర్చుగొచ్చినట్టు పొక్కడం ...

వే — అదీ కాక, ఈ పిల్ల దరిద్రురాలవడం, నాదగ్గర గవ్వేనా లేకపోవడం! ఇలాంటివన్నీ గబ గబా జరిగిపోయినాయి.

మా — ఒస్, ఇంతేకదా! ఇంత మాత్రానికే మీరు ఇద వాలా, చెకో ఇదీనూ! కంగారుకి అవసరం లేదే! తెలుఘులూ, నీకు సిగ్గులేదోయ్, ఇల్లాంటప్పుడు తేలిపోతావా? మీరండి! మీ నాన్నగారూ అమ్మగారూ కలిపి యెంతటివారో మీ రొఖ్ఖరూ అంతటివారు గదా, ఏదో ఉపాయం చూసుగో వద్దుటండీ! వెనకట్లో అయితే, ఈ ముసిలాళ్ళని నేను ఓ ఆట ఆడించేసేవాణ్ణి, ఆలోచన చెయ్యకుండా గూడా! ఇంతప్పుడు (అభినయిస్తూ) కూడా నా ప్రజ్ఞ చూపించాను.

త — అలాంటి ప్రజ్ఞ నాకు లేదు. న్యాయదేవతతో దెబ్బ లాట నావల్ల కాదు.

వే — (కుడి మధ్యకేసి చూస్తూ) అదుగో! కర్పూరం వచ్చింది, నాకోసం.

మా — వెళ్ళి ఎందుకో కనుక్కురండి.

వే — (RM కి వెడతాడు)

మా — తెలుఘులూ!

త — ఓయ్!

మా — ఈ అమ్మాయేనా ఈయన భార్య?

త — ఔను.

మా — ఓ మోస్తరుగా బాగానే ఉంది.

త — ఓ. బాగానే ఉంటుంది.

మా — (అటు చూసి) చూడు చూడు, ఏడుస్తూన్నట్టుందే!

త — మరే. ఏకధారగా ఏడుస్తోంది.

మా — ఏం చెప్మా! కొంప తీసేసి విడాకు లిమ్మంటుందా ఏమిటప్పుడే!

త — ఈ అమ్మాయికికూడా తెలిసిందేమో, వేణుగారికి పెళ్ళి చెయ్యడానికి ముసలాయన ఒక సంబంధం కుదుర్చుకుని వచ్చాడని.

మా — అదనుకోనోయ్. ఈ అమ్మాయి [illegible] కొత్త పెళ్ళి కూతురికి [illegible], లేక పాత పెళ్ళి [illegible]?

త — ఛ, ఛ అలా [illegible]. (చూసి) వేణు [illegible] ఏదో ప్రయాణం చేస్తున్నట్టున్నాడు.

మా — [illegible]! వస్తున్నాడు [illegible]. (వేణు RM నించి వస్తాడు)

ఏమోయ్ [illegible]!

వే — [illegible], [illegible] అంది. వా [illegible] అన్నమాట విని నేను ఒక కొత్త పిల్లనికూడా, కట్టుకుంటా నేమో అని తనకి బాధగా ఉందని చెప్పింది. నేను

అవసరం అయితే దేశమూ ప్రాణమూ వదులుకుంటానుగాని, తండ్రిమాట వినని ప్రమాణంచేశాను. గానికేంగాని, మాలోకం, ఇకనువ్వే నాకు ఆసరా, మరోదిక్కు నాకు లేదు.

మా — ఇల్లాంటి వాటిల్లో సాయం ఎంతమాత్రం చెయ్యానని నేను లోగడ నిజంగా ఒట్టేట్టుగున్నానే, కర్మం!

వే — బాబ్బాబు, నీ కాళ్ళట్టుగుంటాను. నీ ఒట్టుకి డిళ్ళపెట్టు. ప్రతీఒట్టుకీ డిళ్ళకుండా ఉంటుందిగా! నన్నురక్షించు. నా నావ నడుపు. నా సంసారం నిలబెట్టు.

మా — మీ సంసారమంటే మీ రొఖ్ఖరేనా? ఆ అమ్మాయి రాలేదేం నన్ను ఒతిమాలుకోడానికీ, రక్షించమనీ!

వే — వచ్చేదే, కాని, యెవడో ముసిలాడు ఇల్లా మనికేసి వస్తున్నాడని కనిపెట్టి వెళ్ళిపోయింది. నువ్వు అభయం ఇవ్వాలి.

మా — సరే. నాకు మీమీద చాలా జాలి వేస్తోంది. ఇక భయపడకండి, నేను ఏదో మాయపన్ని తంటాలు పడతాను. సరేగాని, ఒక సంగతి! మీ నాన్నగారు ఇల్లా వస్తారనుకోండి, ఆయన్ని మీరు దృఢంగా యెదుర్కోవాలిస్మండీ.

వే — చాలా దృఢంగా ఉండాలని అనుకుంటానుగాని, ఆయనగారు ఎదరపడడంతోటే నాకు ఆపాదమస్తకమూ చెమటట్టి ఒళ్లు కంపించిపోయి చచ్చినంతపని జరుగుతుంది.

మా — అంతపని జరక్కూడదనే నే అనేది. ఎదర పడ్డది లగాయతూ మీరు తెగఉరిమేసెయ్యాలండీ, ఏమనుకున్నారో గానీ! ఆలా చెయ్యకుండా, మీరు పిరికిపడిపోయి చప్పచప్పగా

నసగడం మొదలెడితే,ఆయన మిమ్మల్ని లోకువకట్టేసి ముక్కుకి తాడోసి బరబరా ఈడ్చేస్తాడు...ఏదీ, ఆయనయెదట ఏమాత్రం దిట్టంగా ఉంటారో, ఆయన ప్రశ్నకి సమాధానం ఎంత ధైర్యంగా విసిరేస్తారో, అభినయించి నేర్పుకోండి.

వే — ఏకంగా అప్పుడే చేసేస్తానులేస్తూ, యధాశక్తిగా!

మా — అయ్యో, దూడేసే వాళ్లంతా, అలాగే అనుకుం టారండీ! ఒక్కసారి చూపించండీ, ప్రస్తుతం! చిన్న పూర్వా భ్యాసం చెయ్యండి, ముందాచరించబోయే ధోరణికి!.......ఏదేదీ,చూపు నిక్కచ్చిగా మనోదార్ఢ్యం ఒప్పేటట్టు పెట్టండి. తల ఠీవిగా, మొహం నిబ్బరంగా—(అని, తను అభినయిస్తూ)ఇలా!

వే — (అభినయిస్తూ) ఇలానా?

మా — ఇంకా తీవ్రంగా!

వే — (అభినయిస్తూ) ఇలా ఉంటే చాలా?

మా — చాలు. సరి ఇప్పుడు ఒక్కమాటు నేను మీనాన్న గార్నని అనుకోండి. ఏం? సైయే?

వే — సరే.

మా — నేను గబగబా మీ నాన్నగారిలాగ మిమ్మల్ని తిడుతూ ప్రశ్నలు అడిగేస్తాను. మీరు టకటకా నిబ్బరంగా సమాధానాలు చెప్పేసాగెయ్యండి.

వే — అడుగు, చూస్తాను (అని మొఖం తీవ్రంగాపెట్టి గంభీరంగా ఉండడానికి యత్నిస్తాడు).

మా — (అభినయిస్తూ) ఏంరా, ఫుంఢాకోర్, పనికిమాలిన

దద్దమ్మా, దౌర్భాగ్యపుసన్నాసీ, నా అంతవాడి కడుపున చెడ పుట్టావ్. నే లేనప్పుడు ఇంత ఓఘాయిత్యం చేసి నా యెదట పడ్డానికి నీ మొహం ఎల్లాచెల్లిందిరా, వాజా! నాజాగ్రత్తకి ప్రతిఫలం ఇదిట్రా, భడవా! నా దీక్షకి ఫలితం ఇదిట్రా శుంఠా! నాకుతగ్గ గౌరవం ఇంతేట్రా, నక్కా!

(తనుగా మాట్లాడుతూ) ఇదేమిటండోయ్, ఒక్క ముక్క జవాబు చెప్పనేం? ఇంతే మీ పనా?

(అభినయిస్తూ) తండ్రిఅనుమతి లేకుండా, తండ్రి చెవినేనా వెయ్యకుండా ఒళ్లు కొవ్వెక్కి గాంధర్వ వివాహం ఏర్పాటు చేసుగునా వుట్రా, పశువా! చెప్పరా జవాబూ, చెప్పూ, చూస్తావే? [illegible] చెప్పూ!

(తనుగా మాట్లాడుతూ) ఏమిటండోయ్, [illegible]

[illegible]

వే — ([illegible]) [illegible]

[illegible]

[illegible]

[illegible]

వే — [illegible]

[illegible]

తెలుస్తుంది.

మా — నిజమే [illegible] లేక అక్కడ [illegible]

గనక, మీరెలా తగలేసినా, మీగే చెక్కేసినట్టు కోతలు

కొయ్యొచ్చు గదా అని మీ ధైర్యమా ?

త — (R F కిచూసి) ఇదుగో, మీనాన్నగారువస్తున్నారు.

వే — బాబో అల్లాఅయితే చచ్చాం. (అని L F కి పరుగెట్టుగు పోతాడు.)

మా — ఏమండోయ్ వేణుగారు, ఆగండి ఆగండి ఊరికే అన్నాడండీ! (చూస్తూ) అబ్బే, ఎక్కడాగుతాడూ! దాటి పోయాడు. పాపం ఎంత భయస్తుడో! ఇల్లాంటివాడు తండ్రికి సమాధానం ఏం చెప్పగలడూ?

త — ముసలాయనతో ఏమందాం? నాకు కొత్తగూడాను!

మా — నువ్వు మాట్లాడక రాయల్లా ఊరుకుందూ నే చూస్తాను! పద! (L F కి) పోతారు.

[తెర]

రంగం-2

[RF కేసి [illegible] RF నుండి [illegible] LF కేసి పిల్చిద్దాం జా[illegible]

[illegible] — [illegible]! [illegible]

[illegible]

[illegible] — ([illegible]

తలుపులన్ని [illegible] తెరిసిండి

లోయ్, అన్నట్టు తలుపులుకి స[illegible] చేస్తాను.)

త — మా వేణుగాడు ఎంత సాహసం చేశాడూ!

మా — (విందాం ఉండు అన్నట్టు సంజ్ఞ చేస్తాడు)

క — ఇంతోటి పెళ్లీ చేసేసుగోడం గురించి పీడూ నాఖరూ కలిసి ఏమేమి సమర్థింపులు మొదలెడతారో వినాలి.

మా — (నాలిక చాచితీసుగుని కళ్లుమూసి చెయ్యి ఊపి మాకు తెలుసులేవోయ్ అనేటట్టు సంజ్ఞ చెయ్యాలి.)

క — ఒకవేళ.........పిల్లిద్దరూ...... ..పెళ్ళికానేలేదని దబాయిస్తారేమో!

మా — (దబాయించం అన్నట్టు అభినయిస్తాడు.)

క — లేక క్షమాపణ కోరుకొంటారో!

మా — (కోరుకోవచ్చు అన్నట్టు అభినయిస్తాడు.)

క — లేక సాక్షీపిచ్చిగా కధలుఅల్లి నన్ను మాయచేసేస్తారో!

మా — (చెయ్యొచ్చు అన్నట్టు తర్జనితో అంటాడు)

క — నే చూస్తాకాదూ! మా వేణుగాణ్ణి తీసుగుపోయి, ఒకచోటపెట్టి వాడికి కాపలా వేసేస్తాను. ఇక తలుపులుగాణ్ణి ఒక పొన్నుకర్రుచ్చుగుని కచాపచా చితక్కొడతాను.

త — (మాలోకం కేసిచూసి, కళ్లు తేలేసి కొంచెం కుంగిపోతూ నిట్టూర్పు విడుస్తాడు.)

మా — (వెనక్కి తప్పుగుంటాడు.)

క — (తలుపుల్ని చూసి) ఏమయ్యోయ్, నువ్వేనా! సరి. మాకుటుంబానికి ఎల్లాంటి మంత్రిత్వంచేశావయ్యా [illegible]కుర్రాడికి ఎంత మంచిసారధ్యం చేశావయ్యా!

త — (తెల్లపోతాడు.)

మా — మీరు రావడం, లోపల చాలా సంతోషంగా ఉంది, నారు.

క — ఇటుగో, మాలోకం, క్షేమమా! (అని, తలుపులుతో) ఆజ్ఞలు సాంగోపాంగా అనువర్తించావు! నా వేణు ప్రవర్తన ఒకటోరకంగా ఉంది.

మా — మీ ముఖాన్ని బట్టి తెలుస్తోందిగానండీ, అయినా తమరు యాంత్రా కులాసాగా ఉన్నారాండీ!

క — ఆ. కులాసా కేం లోటూ! (తలుపులుతో) పెదిమి కదపకుండా అల్లానే ఉండిపోయావేమిరా కొయ్యముక్కా! (అని గుప్పిళ్ళు పట్టి పళ్ళు కొరుకుతాడు.)

మా — మీ ప్రయాణం మాంచి ఉషార్ గాఉందాండీ!

క — ఆ. చాలా సొగసుగా ఉంది. కాని నువ్వొఖమాటుండు (తలుపుల్ని చూడకుండా) లుచ్ఛాని మొహం వాచేట్టు చివాట్లెయ్యాలి!

మా — చివాట్లా?

క — ఓ. వేడివేడివి.

మా — ఎవర్నండోసె? (అని, వెకిలిగా నకిలిస్తాడు)

క — ఎవర్నా, (తలుపుల్ని చూపిస్తూ) ఈ ద్రోహిని!

మా — ఎందుకండీ పాపం!

క — సరే. ఎందుకండా-? నే లేనప్పుడు జరిగిన చర్య నువ్వు విన్నలేదా?

మా — విన్నట్టున్నాను, ఎదో చాలా అల్పవిషయం

కాదండీ?

క — అరె! అల్ప విషయమా? జరిగిన ఓఘాయిత్యం ఒక అల్ప విషయమా?

మా — ఆ విషయం అల్పవిషయమే అని మాలాగే మీరుకూడా ఒప్పుగోడమే యెక్కువ నయం అని నే ననుకుంటానండీ.

క — జరిగిన దారుణం పెద్ద తప్పనేనా సందేహించవ్?

మా — (తేలిగ్గా) ఏమో! నేను సందేహాల మనిషిని కానుస్మండి.

క — ఏమిటీ! తండ్రి అనుజ్ఞ లేందే, కొడుకు పెళ్ళి చేసేసుగోడమే!

మా — అదా. అది కొంతవరకు తప్పే అని చాలావరకు వాదించచ్చు గానండీ, దాన్ని గురించి మీరింత గోల చెయ్యాడం మరీ తప్పని రెట్టింపు వాదించచ్చునండీ.

క — అలాంటి ఊహా నా ఊహా వేరు. నేను [illegible]
ప్రచా[illegible]
[illegible]

[illegible]

[illegible]

మీ[illegible]
అతడికి నిత్యపూజ యెంత భక్తిపరంగా చేశానో వాకబు చెయ్యండి. మీకే తెలుస్తుంది. అడుగుజాడలు ముద్దెట్టు

గోవలిసిన పితృపాదుల విషయంలో ఎంత అవజ్ఞ అతడు చేశాడో అనే విషయం గురించి నేను అతడికి ఎన్ని ఘాటురకం ఉపన్యాసాలు ఇచ్చానో, కనుక్కోండి ... కానండీ, మళ్ళీ బాగా ఆలోచించాను. ఆయన చేసిందాల్లో విరుద్ధం ఏమీలేదు.

క — అగే, మళ్ళీ అల్లా అంటావేమయ్యా! ఏమిటి నువ్వనే మాటా! ఇందులో ఏమీ విరుద్ధంలేదూ! నాతో చెప్పనేనా చెప్పకుండా నేరుగా వెళ్ళి వాడు ఎవత్తినో పరాయి దాన్ని ముడెట్టుగోడం వైపరీత్యంకాదూ?

మా — అవునండీ, ఎవడేంజేస్తాడూ! కల్యాణం ఘడీమని తోనుగొచ్చేసింది. రాత ఎవడు తప్పిస్తాడూ!

క — ఓవహోహూ! ఈసబబు మాబాగాఉంది. దగా, చౌర్యమూ, హత్యా అన్నీ చేసెయ్యడమున్నూ రాత, విధి, కర్మం అని సబబులు చెప్పడమూనా?

మా — కాదుకాదు. నామాటలకి మీరు మరీ దూరాన్వయం చేస్తున్నారు. నాఅభిప్రాయం ఏమిటంటే, (దగ్గి గాత్రం సాఫుచేసుగుని) ఆ వ్యాపారంలో...ఆయన...మరీ ఎక్కువ జోక్యం కలిగించుగున్నారు.

క — పోనీ సరే, అంత జోక్యం ఎందుకు కలిగించుగోవాలీ?

మా — సరిపోయిందండోయ్! మరి యవ్వనం అంటే ఏమిటీ? శాస్త్ర వయిస్సువాడికి ముసిలిఅనుభవం ఎక్కణ్ణించి వస్తుందీ? యువకులు చాలా సబబుగా ఉంటారనుకోడం ఏం సబబండీ! ...... మాటవరసకి చెప్తాను. మా యజమాని,

బాచిగారు నేనెంత చెబితేం, ఇంతకన్న ఓఘాయిత్యం చేశారు. అంతదాకా ఎందుకూ! మీరు! మీరు చిన్నప్పుడు ఎంత ఇదిగా ఉండేవారు చెబుదురూ! అని (నవ్వు తెచ్చి పెట్టుగుని) మిమ్మల్ని పట్టపగ్గాల్లుండేవా! ఎంత విలాసంగా ఉండేవారూ! మీ పట్టు ఎలాంటి పట్టూ, రాక్షసిపట్టూ! ప్రతీపట్టూ మీరు సాధించి మరీ వొదిలిపెట్టేవారు గాని, ఊరుకునేవారా?

క — (సిగ్గు అభినయిస్తూ) నిజమే! నేను చిన్నప్పుడు విలాస పురుషుణ్ణే! కాని, ఇలాంటి అసందర్భాలు చేశానామరీ!

మా — లేదు! మీరు మరోలాంటి అసందర్భాలు చేశారన్నమాట! ఆయన మాత్రం ఏంజేస్తాడూ! చూశాడూ! ప్రేమ కనిపించింది. కనబడ్డ స్త్రీలంతా మన్నే ప్రేమిస్తున్నారని అనుకున్నాడు, మీరనుకున్నట్టే! ఆవిడ షోగ్గాఉంది, పోనీ అని మళ్ళీ చూశాడూ, అడ్వాన్సుగా ప్రేమించాడు, వేడిగా నిట్టూర్చాడు, యథాశక్తి తపించాడు, తెగించి అడిగాడు, నేర్పులో ఒప్పించాడు. ఇదంతా వాళ్ళవాళ్ళు కనిపెట్టి, ఆ పిల్లని ఇతని నెత్తికి రుద్ది బలిమిని కట్టబెట్టారు.

త — (తనలో) హారి! పడగొట్టేశాడు ముసిలాణ్ణి!

మా — మరోటిట! ఇతడు పెళ్ళాణ్ణి పెంకితనం సాగిస్తే ఈయన్ని కూనీచేస్తాం అన్నార్టండీ!, పెళ్ళినయమా చావు నయమా చెప్పండి.

క — ఇంత బలాత్కారంగా పెళ్ళిజరిగినట్టు నాకు తెలియదే!

మా — తలుపుల్ని అడగండి. ఆ కథంతా చెబుతాడు.

క — ఏంరా, మావాడికి బలిమినా పెళ్ళిజరుగుతా?

త _ (దణ్ణంపెట్టి తల ఊపుతాడు)

మా — హుఁ! నేనేమన్నా అబద్ధం ఆడగల్ననుకున్నారా?

క — లేదులే! అల్లాయితే మావాడు ఓ న్యాయవాదిని మాట్లాడుకుని చార్జీ దాఖలు చెయ్యవలిసింది.

మా — ఆయన ఆపనిమాత్రం చెయ్యనన్నారు.

క — చేస్తేం! అయ్యోయిమూర్ఖత్వమా! ఆపెళ్ళి రద్దుచేసుగో వచ్చుగా?

మా — పెళ్ళి రద్దా?

క — మరే.

మా — మీాగే ఒప్పరు.

క — ఇదేమిటీ? నే ఒప్పనూ, ఆ చాటుపెళ్ళి రద్దు చేసుగోడానికి?

మా — ఒక్కనాటికి ఒప్పుకోరు.

క — కొడుకుయెడల జరిగిన దౌర్జన్యాన్ని అరికట్టడానికి తండ్రికి హక్కులేదూ?

మా — ఉండచ్చుగాని, ఆయన ఒప్పుగోరు.

క — నేను ఒప్పుగోదూ?

మా — ఎంతమాత్రం.

క — మా అబ్బాయి! (అని చొక్కాచేతులు పైకిత్తోసుగుంటాడు).

మా — మీా అబ్బాయే! వాళ్లఒత్తిడికి తను బెదిరి పోయా

నసీ, వాళ్లు చావదన్ని తనికి బలిమిని పెళ్ళిచేశారనీ చెప్పు గోడం ఎంత నీచమండీ! అసలే నీచం, మీ అంతవారి పుత్రుడికి మరీ నీచం.

క — సింగినాదం! ఏమీ భరవాలేదు.

మా — ఆలోచించండీ! తన సమ్మతినే పెళ్ళాడానని చెప్పు గోడం అతనికీ మీకూగుడా గౌరవమే.

క — ఆఁ, తన సమ్మతిలేకుండానే పెళ్ళిజరిగిందని చెప్పు గోడం అతనికీ నాకూగుడా గౌరవమే అని నేనంటాను.

మా — ఆయన అలా చెప్పడని నా నమ్మకం.

క — వాడు అలా చెప్పేటట్టు నే చేస్తాగా.

మా — ఆయన అలా చెప్పడానికి ఒప్పుగోడని రాసిస్తాను.

క — మాచక్కా ఒప్పుగుంటాడు వెళ్ళవోయ్, లేకపోతే వాడికి వారసత్వం లాగేస్తాను.

మా — ఎవరు? మీరా?

క — అవునూ, నేనే.

మా — చా చా.

క — చాచా ఏమిటి?

మా — మీరు వారసత్వం మీ ప్రాణం పోయినా తీసెయ్యరు.

క — తీసెయ్యనూ?

మా — తీసెయ్యరండీ, ఎలా?

క — ఏమిటీ?

మా — ఉహూఁఉఁ. చెప్పాగా!

క — తీసేస్తే నాకు అడ్డు ఎవరూ?

మా — మీరే.

క — నాకు అడ్డు నేనేనా?

మా — అవునండీ. అంతపని చెయ్యడానికి మీకు గుండె రావద్దుటండీ!

క — వస్తుంది.

మా — ఆఁ, ఎక్కడొస్తుందీ, ఊరికే అంటున్నారు.

క — ఊరికే అనటంలేదు.

మా — వాత్సల్యం అన్నింటినీ జయిస్తుంది.

క — జయించదు.

మా — అబ్బే, జయించేస్తుంది.

క — ఛీ, ఊరుకో. నేను మావాణ్ణి నిమిషంలో బేవారసుగా చేసెయ్యగల్తును.

మా — ఆఁ ఊరుకోండీ, ఎందుకొచ్చిన బేవారసు మాటలు!

క — అయితే చూపిస్తాను, చర్యా.

మా — అబ్బో, మీ హృదయంలో ఉండే దయారసం నాకు తెలుసులేస్తురూ.

క — ఈ మాటలకేంలే! నాకు అవసరాన్ని బట్టి కోపం బోలెడు వస్తుంద. సరే, నవ్వండు. మనిషిని తినేస్తున్నావు! మరీనీ. (తలుపులుతో) ఒరేయ్, చవటా! నువ్వెళ్ళి మావాణ్ణి

పిల్చుకురా. నేవెళ్ళి గిరటయ్యగారిని కలుసుకుని మావాడు ఆడేసిన పెళ్ళిసంగతి ఆయనతో చెప్పుకోవాలి.

మా — చిత్తం! నా అవసరం ఉంటే కాకిచేత కబురంపండి, ఆజ్ఞాపించండి. పని అయిపోయిందన్నమాటే.

క — సరే సరే, (అని R F కి నిష్క్రమించబోతూ) ఆరి వేణూ! నీపని ఇద్దై పోనూ! వీణ్ణి బేవారసుణ్ణి చేద్దాం అంటే వీడు నాకు ఏకపుత్రుడైనాడుగదా! వెనకటి ఆపిల్ల జీవించి ఉంటే నాకు లోటనిపించకపోను గదా! (అంటూ R కి నిష్క్రమిస్తాడు.)

త — అబ్బ! మాలోకం నువ్వు అసాధ్యుడవోయ్. నీ ప్రజ్ఞ అద్వితీయం, ఒప్పుకున్నాను. మనం నెగ్గితీరతాం కాని మనకిప్పుడు కొంతసొమ్ము కావాలి. బాకీలవాళ్ళు నిలవనియ్యటంలేదు.

మా — సొమ్ము నే తీస్తాను. పన్నాగం ఇదివరకే వేశాను. కొంచెం ఆలోచిస్తున్నాను. ఓ మనిషి కావాలి, కాని ఒఖ్ఖసారి ఇల్లాచూడు (అని జేబులోంచి ఓమడతటోపీ వంటిది తీసి) ఇది తలమీద కుడిపక్కకి పెట్టుకో. భయంకరంగా మొఖంపెట్టు. చెయ్యి ఇల్లా నడుందగ్గిర వెయ్యి. రాగనాటకాల్లో చమక్కారాజు లాగ నడు. ఆఁఆఁ ఆమాత్రం చాలు! రా, వెడదాం రా. నీ కంఠధ్వనీ మొఖమూ మారుస్తాలే. నువ్వుచాలు, పని గడుస్తుంది.

త — మాలోకం, నీకు చాలాపుణ్యం ఉంటుంది. కాని న్యాయదేవతకీ నాకూ బేటీ రానియ్యకేం!

మా — ఫరవాలేదు రావోయ్! కష్టాలు సమంగా పడదాం.

ఒకరికి రెండుమూడేళ్లు ఎక్కువైనా, ఒకరికి తక్కువా అయినా, ధీరుడైనవాడు జంకకూడదు.

త — ఖైదంటున్నావేమిటి ?

మా — ఖైదంటేనా! ఇతరుల సౌఖ్యంగురించి శ్రమపడేవాడికి బహుమతి ! (అని L F కి నిష్క్రమిస్తాడు. తలుపులూపోతాడు.)

[తెర]

రంగం - 3

[మరో వీధి. ఆదుర్దాగా గరటయ్యా, తొందరగా కదంబం ఉంటారు. RM నించి ముందు కదంబం, వెనకాల గరటయ్యా వస్తారు.]

క — రండి, గరటయ్యబావగారు

గ — చిత్రం, చిత్రం! (అనివెనక్కి చూస్తాడు)

క — మీరు ఏదో కొంత కంగారుగా ఉన్నట్టున్నారు.

గ — ఏముందీ ! ఇహనో ఇప్పుడో మా అమ్మాయి ఓడ దిగుతుందని తెలిసింది. కాని, లాభం ఏమిటీ ? మనం అనుకున్నది ఒకటీ, జరిగింది మరోటీ. మీఅబ్బాయి దుష్ప్రవర్తన వల్ల పరిస్థితి తిరగబడిపోయింది.

క — బావగారూ! అందునిమిత్తం మీరు ఆదుర్దాపడకండి. జరిగినదానికి ప్రతిక్రియచేసేసి, వివాహాచరణ ఆటంకరహితం అయేట్టుచేస్తాను. చెయ్యడంలో తక్షణం చేస్తాను.

గ — అది సరిలెండి. కాని, కోప్పడకుండా ఉంటే ఓమాట చెబుతాను. ఈ కుర్రాళ్లవిద్య ఉందే, దాన్ని గురించి యెంత

జాగర్తపడ్డా చాలడం అంటూ ఉండదని నా అభిప్రాయం.

క — అది యెంతో యదార్థం. కాని, అదెందుకిప్పుడూ!

గ — ఎందుకా! కుర్రాళ్ళ తప్పులన్నీ తండ్రులు వాళ్ళకిచ్చే తప్పుడు శిక్షణవల్లే జనిస్తాయి.

క — నిశ్చయంగా కొన్ని కొన్ని సందర్భాల్లో అంతేనండి. ఆ మాట నాతో అంటున్నారెందుకూ?

గ — మీతో ఎందుకా!

క — మరే నాతో ఎందుకూ?

గ — ఎందుకంటే, మీరు ధైర్యం వహించి, చిన్నప్పుడే గనక మీ అబ్బాయిని సరిదిద్దివుంటే, అతడు మిమ్మల్ని ఈ రీతిగా దగాచెయ్యకుండా ఉండేవాడు.

క — బస్, అదోటా! అల్లానా! అక్కడికి మీ అబ్బాయిని మీరు ఇంతకంటె ఎక్కువగా సరిదిద్దుకున్నట్టనా?

గ — భేషుగ్గా, మా వాడు మీ వాజమ్మలాగ తప్పుడుపన్లు చేస్తే నేను దుఃఖిస్తాను.

క — సరిసరి. అంత చక్కగా మీరు తరిఫీయతు చేసిన మీవాడు మా కుంకకంటె అపృచ్ఛఫు పన్లు చెయ్యడమే జరిగితే, అప్పుడు మీ కేమిటి దారి?

గ — ఆఁఆఁఆఁ......ఏమిటీ?

క — ఆఁ, మరేమిటనుకున్నారు! (అని యూసడిస్తాడు.)

గ — ఏమిటి మీ ఊహ?

క — ఏమిటా! మరొకరి లోపాలెంచి తాటాకులు కట్ట

డంలో తొందరకూడదు. గాజుకొంపల్లో ఉంటూ బయటవాళ్ళ మీాద రాళ్ళు రువ్వకూడదు.

గ — నాకు మీారనేది బోధపడటంలేదు.

క — బోధపడుతుంది, ఆట్టే తొందరపడకండి.

గ — మావాడి ఓఘాయిత్యం కూడా ఏదేనా విన్నారా ఏమిటి?

క — బహుశా విన్నాన్లెండి, అలాంటిదే ఒకటి.

గ — అయ్యో నాదశా! ఏమిటదీ?

క — మీావాడి నౌఖరు, మాలోకం, తొందరలో సహాం సహాం చెప్పాడు! పూర్తిగా అదేముటో వాడేనా చెబుతాడు, ఎవడేనా చెబుతాడు. నే పోవాలి. న్యాయవాది నెవర్నైనా కుదుర్చుగుని మాట్లాడి చర్యతీసుగోవాలి, వస్తాను (అని L F కి పోతాడు.)

గ — ఛీ! పిల్ల రావడం గురించి అగ్రహారంలో ఉంటూ కుర్రాడిగా ఉండగా ఎన్నెన్నో మాటలు విన్నానూ! ఎంత చిక్కొచ్చిందీ! మాటోగా [illegible]

[illegible]

ఇదేమిటి [illegible]

[R I [illegible]]

ఇదిగో [illegible]!

బా — (పట్టుగునేటందుకు తండ్రి దగ్గరికి వెడుతూం వచ్చారా నాన్నగారూ!

గ — (తప్పుగుని) వచ్చాను కాని, ఎడంగా ఉండు, మాట్లాడాలి.

బా — ముందు యోగక్షేమం అడగనీండి.

గ — అల్లాకాదు ఉండమంటే.

బా — మీరు క్షేమంగా వచ్చేసినందుకు నన్ను సంతోష పడనియ్యరా ఏమిటి ?

గ — దానికేంలే! ముందు ఒకవిషయం స్థిరపరుచుగోవాలి.

బా — ఏమిటది ?

గ — అల్లానుంచో. నీ మొహం చూడనీ.

బా — ఎందుకండీ ?

గ — ఏదీ, నాకేసి తిన్నగా చూడు !

బా — ఇదుగో.

గ — నే లేనప్పుడు ఏం జరిగిందో చెప్పు.

బా — ఏం జరిగిందీ ?

గ — నేను వెళ్ళగానే; నువ్వు ఏంజేశావూ ?

బా — ఏంజెయ్యమంటారు, నాన్నా !

గ — ఏం జెయ్యమనడంకాదు, ఏం జేశావని.

బా — మీకు కోపంవచ్చేది ఏదీ చెయ్యలేదు.

గ — ఏదీ ?

బా — ఏదీ.

గ — నువ్వు మహానిబ్బరమైన కంఠంతో మాట్లాడుతున్నావే!

బా — ఏ మాయా ఎరగను గనక.

గి — పాపం, ఎంత అమాయకుడివి! మాలోకం యావత్తూ చెప్పేశాడులే.

బా — (తెల్లబోతూ) మాలోకమా?

గి — మరే. ఏం? ఆ మాట అనేసరికి నీ రంగు మారుతోందేం?

బా — వాడు నే చేసిన పని గురించి మీతో చెప్పాడా!

గి — (వినిపించుకోనట్టు) సరే సరే సరే. ఆ వ్యవహారం మాట్లాడడానికి ఇది స్థలంకాదు; మరోచోటికి వెళ్ళాలి. ఓరి, ద్రోహీ, నాకు అప్రతిష్ఠ తెచ్చిపెట్టడానికి సంకల్పించావా? నీవు నా పుత్రుడు కాడు పొమ్మంటానుస్మీ, నీ మొహంచూడను, జాగ్రర్త, అన్నా? .. (అంటూ L F కి నిష్క్రమిస్తాడు.)

బా — ఆరి, మాలోకం! ఎంత స్వామిద్రోహంచేశాడూ! నా గుట్టు కాపాడవలసినవాళ్ళల్లో మొదటివాడు నన్ను వీధిని పడేశాడే! వెళ్ళి నాగొడవ యావత్తూ మా నాన్నతో ఊదేసి ఉంటాడు. సరే మొదట వాడి ముడుసులు విరగ్గొట్టాలి.

[R F నించి మొదట వేణూ, వెనకాల మాలోకమూ వస్తారు.]

వే — రా, మాలోకం, దేవుడు నాకు నిన్ను చూపించాడు.

బా — (మాలోకంతో) రావోయ్, తుంటరి లుచ్ఛా!

మా — నేను మీ నౌకర్ని. నన్ను మీరు అతిగౌరవం చేస్తున్నారే ఎందుకోగానీ!

బా — (కోపంతో కత్తిలాగి) నన్ను యాగీ చేస్తున్నావుగా! ... నీకు బుద్ధి వచ్చేటట్టు చేద్దామని.

మా — (మోకరించి) అయ్యో!

వే — (మధ్యకివెళ్ళి) బాచీ!

బా — అడ్డం రాకు, వేణూ!

మా — (బాచితో) కానీండీ, స్వామీ.

వే — (బాచిని పక్కకితీసి) నీవుణ్యామాయిరి, ఊరుకో!

బా — (మాలోకాన్ని కొట్టబోతూ) ఉండు, నన్ను కసి తీర్చుగోనీ, వీడిమీాదా!

వే — నువ్వు మాలోకాన్ని కొడితే, మనస్నేహంమీాద ఒట్టు!

మా — (లేచి, అమాయికంగా) అయితే మీాకు హాని నేను ఎంజేశాననీ?

బా — ఏంజేశావనా! ఇంకా మాట్టాడతావేంరా సిఖండీ!

వే — బాచీ, తగ్గు, తగ్గు.

బా — అల్లాకాదు, వేణూ వీడునాకు ద్రోహం చేశాడు. అది ఒప్పేసుగుంటేగాని నేను ఒప్పను. వీడి దగా నాకు తెలియదనుకున్నాడు. అది వీడు న్యాయంగా ఒప్పుగుంటేసరే, కస్తే వీడి ఒళ్ళు చిల్లులోడిచి జల్లెడ చేసేస్తాను.

మా — ([illegible]) అబ్బే! మీాకు అంత ద్రో[illegible]!

బా — చెప్పిందే, ఒప్పుగో!

మా — ([illegible] సుగుని, [illegible]) మీాకు ద్రో[illegible] చేశానంటారా!

బా — మరేరా శుంఠా! నీ మనస్సు నీకు సాక్షి కాదూ!

మా — మీా మాట నాకు బోధపడటం లేదండీ (అని

యాదాలాభంగా చూస్తాడు.)

బా — (కొట్టబోయి) బోధపడటం లేదేం!

వే — బాచీ, తొందరపడకు.

మా — ఆఁ ఆఁ. అల్లాయితే ఒప్పుగుంటాను పట్టండీ, ఎందు కొచ్చిందీ! మరి, మీరు తెచ్చిన గొప్పసారాయి నేను తాగేసి, ఇన్నినీళ్లు పారపోశాను అదిపెట్టినచోట. ఆ సారాఅక్కడ కారిపోయిందనుకున్నారు, మీరు.

బా — ఆఁ, ఓరీద్రోహీ! అది కాజేసింది నువ్వేనా! దానీ దేమో అనుకుని, దాన్నితిట్టాను.

మా — (నవ్వుమొహంతో) నేనేనండి. (దీనంగా) అందుకు నేను చాలా విచారిస్తున్నాను.

బా — ఇది సరి, నాకు తెలిసింది వేరు.

మా — మరోటా! మరోటేదీ నాకు జ్ఞాపకం లేదండీ.

బా — (కొట్టబోయి) జ్ఞాపకం ఉండదంటావా, అనవా?

వే — (బాచిని ఆపుతాడు.)

మా — [illegible], అప్పుడప్పుడు! కోయపిల్లకి గడి యారం [illegible] నా చేతికిచ్చా[illegible], [illegible] పిల్లకివ్వలేను, నేనే ఉంచేసుకున్నాను.

బా — [illegible] ఆ గడియారం?

మా — మరేనండి భాగ్యమాంపమిటి, పోనీ టైం తెలుస్తుంది గదా అని చెప్పేసి.

బా — ఆహాహా, ఏం విశేషాలు చెప్పేస్తున్నావ్, నాఖ రంటే నాఖరువి నువ్వే, ఇదీకాదు నే విన్నది.

మా — పెద్ద ఒట్టు, మరేమీ లేదండీ!

బా — (కత్తి లాగబోతూ) ఛీ, చెప్పు.

వే — బాచీ, నీకు దణ్ణంగాని, ఆ కత్తిలాక్కు, ఇవతలకి.

మా — (అప్పుడు జ్ఞాపకంవచ్చినట్టు నటిస్తూ) మరే మరే మరే అది! ఆర్నెల్లకిందట మిమ్మల్ని ఓ దెయ్యం కర్రుచ్చుగుని బుర్ర బద్దలు కొట్టలేదూ?

బా — ఆఁ.

మా — ఆ దెయ్యాన్ని నేనే.

బా — ఆరి నిన్ను పాడిచెయ్యా!

మా — ఎం జెయ్యను మరీ! మీారు రాత్రిళ్ళు ఎక్కడికో లేచి పోతూండడం చెప్పకుండా! ఆ దెబ్బతోగాని, మీా ఆటకట్టలేదు.

బా — పోనీ అవన్నీ సరేనోయ్, మానాన్నతో ఏం చెప్పావో చెప్పు.

మా — మీా నాన్నతోటా?

బా — ఓరి చోరీ! మా నాన్నతో నేనోయ్!

మా — ఆయన్ని ఇంతవఱకు నే చూణ్ణేలేదు, ఓడదిగిన తరవాత.

బా — నువ్వు చూణ్ణేలేదూ!

మా — లేదండీ.

బా — ఆమాట నిజమేనా అని.

మా — అయ్యో! పండులాంటి నిజమండీ. ఆమాట ఆయన చేతే పలికిస్తాను.

బా — ఏమో మరి, ఆయనే నాతో చెబుతా.

మా — క్షమించండి, ఆయన మీతో చిన్నకోత కోశారు. (R M కేసి చూస్తూ) ఎవరో మిమ్మల్నే గావును రమ్మంటున్నారు.

బా — (R M కి చూసి) సన్నే. ఇప్పుడే వస్తా (అని వెడతాడు.)

వే — ఆ ముసిలెవరో చూడు, మాలోకం!

మా — (R M కి పరకాయించి) ఎవరో కోయదిలా ఉంది.

వే — ఏమంటుందేమిటి!

మా — ఆc దూరం, వినపడదు.

వే — అయినా చూడు.

మా — మొదట (తర్జని చూపించి) ఇల్లా అంటోంది. తర వాత (తర్జనీ మధ్యమాలు ఆడించి) ఇల్లా అంటోంది.

బా — (R M నించి చాలా ఖిన్నుడై వస్తాడు.)

వే — ఏమోయ్, బాచీ, అల్లా డీలాపడిపోయావేం?

బా — ఏముందీ, నాయత్నం అంతా వ్యర్థం అయిపోతోంది.

వే — ఏం, ఏం?

బా — ఆ కోయవాళ్ళు ఆ పిల్లని నా కిచ్చెయ్యడానికి ఒక వెయ్యి పుచ్చుగుంటారట.

వే — ఒక వెయ్యా!

బా — మరే, పైగా అంత సొమ్మూ రెండు గంటలలోపల ఇవ్వాలిట.

వే — రెండుగంటల లోపల!

బా — మరే, లేకపోతే, ఆ పిల్లని వాళ్ళు తీసుకుపోతార్ట.

మా — ఒకటంటే వెయ్యీ, రెండంటే గంటలునూ నే అన్నాగా!

బా — సరేగాని, మాలోకం, నా ముద్దు మాలోకం నీ సాయం అర్థిస్తున్నాను.

మా — (తిప్పగుంటూ ఆడుతూ) ఓహోహో, ఇదెప్పణ్ణించీ! నా ముద్దు మాలోకంట, సెబాసు, ఇప్పుడు ఈద్రోహి ముద్దొస్తున్నాడేం! అవసరంగా మరీ!

బా — నీ వెనకటి తప్పులూ ముందు రాబోయే తప్పులూ కూడా క్షమించేశాను.

మా — ఒక్కనాటికీ క్షమించకండి. [illegible] నా వొళ్లు [illegible] చేసెయ్యండి. ముందు [illegible] చంపాలి. [illegible] నాకు [illegible]దూ.

బా — [illegible] నా [illegible] నా ప్రాణం రక్షించు. [illegible]

మా — [illegible] ఉండండి.

బా — [illegible] నా ప్రియుణ్ణి ముద్దైనవాణ్ణి నేను చం[illegible]గుంటాను! నీ అఖండప్రజ్ఞ సర్వాన్నీ జయిస్తుంది. ఆ ప్ర[illegible] దాఖలా కనపరచ మని ప్రార్థిస్తున్నాను.

మా — చూస్తారేం, ఒక్కదెబ్బ వేసెయ్యమంటే !

బా — అబ్బ, జాలిదల్చి సాయం చెయ్యమంటే !

వే — కాదు మాలోకం, నువ్వు సాయం చెయ్యాలి.

మా — ఇన్ని తిట్లు పడ్డంతరవాత !

వే — నేనుకూడా అతని తరఫున నిన్ను ఒతిమాల్తున్నాను.

మా — ఇంత అవమానం మరిచిపోడానికి శక్యమా ?

వే — నువ్వు ఆగ్రహానికి లొంగిపోకూడదు, మాలోకం.

మా — లేకపోతేను, చట్టుని చక్కా వచ్చి, తిట్టేస్తున్నాడు, మహా ! ముగ్గుణ్ణి తిట్టినట్టు.

బా — నా పొరపాటు ఒప్పుగుంటున్నాను.

మా — (తిరుగుతూ) ద్రోహినిట, లుచ్చానిట, తుంటర్నిట.

బా — నాకు నిజంగా చాలావిచారంగా ఉంది.

మా — (తిరస్కరించే మొహంతో) నా వొళ్ళంతా పొడిచి జల్లెడ చేసేస్తాట్ట ఈ మొహం !

బా — బాబూ, నిన్ను మనసారా ప్రార్థిస్తున్నాను. ఇదుగో (అని మోకరిస్తాడు).

వే — మాలోకం ! ఇక నువ్వు ఆగకూడదు.

మా — అయితేచాలు, మరిలేవండి. ఇల్లాంటిపని మరెప్పుడూ జరగనీకండి.

బా — సాయం చేస్తానను, లేస్తాను.

మా — సరే, లేవండి చూస్తాను.

బా — (లేచి) కాని, వ్యవధి అట్టేలేదు.

మా — ఆ భయంలేదు. మీ కెంతసొమ్ముకావాలీ ?

బా — ఒఖవెయ్యి.

మా — (వేణుతో) మీకు ?

వే — రెండు వందలు.

మా — సరే, మీ మీ తండ్రుల దగ్గిర్నించే నేను ఆ సొమ్ములు పిండాలి. (వేణుతో) మీవిషయంలో నాపన్నాగం సిద్ధంగానే ఉంది. (బాచితో) మీవిషయంలో సంగతి ఏమిటంటే మీనాన్న పరమలోభి. కాని, ఆయనతో వ్యవహరించడం తేలికే. ఏమంటే, ఆయనికి బుద్ధి వికోశాన్నీ లేదు. కావలిసిన మొత్తం పెద్దదైనా పని జరిగిపోవచ్చు. సరే సరే మీరిద్దరూ తక్షణం నిష్క్రమించండి. (వేణుతో) అయ్యా, తలుపులికి పని చెప్పాను. ఆ పనిమీద త్వరగా నిబ్బరంగా రమ్మనిచెప్పండి. ఊం (అని చిటికెలు వేస్తూ వెళ్ళిపొండని సంజ్ఞ చేస్తాడు) మీనాన్న వస్తున్నారు.

(వేణూ బాచీ L F కి వెళ్ళిపోతారు. R F నించి, ఆలోచిస్తూ కదంబం వస్తాడు.)

మా — దణ్ణాలండి, స్వామీ !

క — (తల ముందుకి కొట్టి) ఇదుగో మాలోకం !

మా — చిత్తం ! అబ్బాయిగారి ప్రవర్తనగురించి . ఆలోచిస్తున్నట్టున్నారు !

క — మరే ! తల్చుగుంటే గుండె చెరువవుతోంది.

మా — జీవితం దుఖమయమండి. అన్నీ కష్టాలే. ఒడిపట్టి

సిద్ధంగ్గా ఉండాలి కష్టాలకి. శాస్త్రం చెబుతారు చూడండీ, తమకు తెలిసే ఉంటుంది.

క — ఏమిటదీ !

మా — ప్రయాణం వెళ్ళొచ్చిన సంసారి ఇంటి వార్తలు వినడానికి సిద్ధంగా ఉండాలి — తను లేనప్పుడు ఇల్లు కాలిపోవడం, ఆస్తి పరారీ అయిపోవడం, భార్య వెళ్ళిపోవడం, కొడుకు పెళ్ళి చేసుగోవడం, కూతురు పెళ్ళిమానుకోవడం—ఇల్లాంటవి. ఇటు వంటివి ఎన్ని వినపడకపోతే అంత అదృష్టం అనుకోవాలిట— అదీ శాస్త్రం !

క — శాస్త్రం బాగానే ఉంది. ఇప్పుడు దారి చూసు గోవద్దు మరి ! న్యాయవాదిని చూసొచ్చాను.

మా — బాబూ, నన్నడిగితే వ్యాపారం పైసలవాలంటే మరోమార్గం చూడండి. ఈదేశంలో దావాలువేసే కంటె ముళ్ళకంపలో దూరడం నయం.

క — నాకు ఆమాటా తెలుసు. కాని, ఎంజెయ్యనూ !

మా — నేనూ ఓమార్గం ఆలోచించి ఉంచానండి. ఏమం టారా, గొప్ప తండ్రులు ఇటువంటి బాధల్లోపడి ఉండడం నేను భరించలేను. అందులోనూ, మీరంటే నాకు ఎక్కడ లేని ఇదీ ఆయిరి !

క — నీకు కృతజ్ఞుణ్ణి, చెప్పు.

మా — ఆఁ, మరేంలేదండి, ఇప్పుడు మీ కోడలుందా !

క — కోడలెవత్తీ !

మా — అదే అదే, మీఅబ్బాయి కట్టుగున్న పిల్ల. ఆ పిల్ల అన్న ఉన్నాడు. వాడు అగ్గిరాముడు! వాడు నిప్పుతింటాడు, నీళ్లు ముడేస్తాడంటే నమ్మండి! వాడు కత్తిపోటు పొడుస్తాడండీ మనిషినీ—ఒక్ఖటే పోటు!—దాంతో మరిభోజనం అక్ఖర్లేదు. ఎదటి మనిషిప్రాణాలు వాడు, ఇల్లా, గొటోతీసినట్టు, తీసేస్తాడు. వాడు మీ వాణ్ణి పట్టుగుని పచ్చడికింద కొడుతూంటే చూడ లేక నేను అడ్డుకున్నాను. "ఆగవోయ్. అవతల దుక్కలాంటి ముసిలాయన ఉన్నాడు, తండ్రీ! ఆయనకి హాకూ్కా తిక్కా ధనమూ స్తోమతూ న్యాయమూ గౌరవమూ బోలెడున్నాయి. ఈపాటికి తగ్గూ! తగ్గవోయ్, తగ్గూ! ఏదోపుచ్చుగుని ఈపెళ్ళి రద్దు చెయించెయ్. అది నీకు లాభం" అన్నాను. దాంతో అంతటి వాడూ మెత్తపడ్డాడు, కొంతసొమ్మిపారేస్తే పెళ్ళి రద్దు చెయ్యడానికి వాడు ఒప్పేట్టే కనిపించాడండి.

క — అల్లాగా! అయితే ఏమాత్రం అడిగాడేమిటీ!

మా — అబ్బో! మొదట మరీ విరుద్ధంగా అడిగాడులెండి.

క - ఎంతేమిటి?

మా — చాలా విపరీతమండీ.

క — అవున్లే, పోనీ ఎంతా?

మా — అయిదారు వందలు తెమ్మన్నాడు.

క — ఏడవలేకపోయాడు, పోదూ, అయిదారు వందల వ్యాధులుకూడా తెచ్చిపెట్టమనక పోయాడూ! ఇవతల నేను చచ్చుపీనుగు నని అనుకుంటున్నాడా ఏమిటి?

మా — సరిగ్గా నేనూ అల్లా నేఅన్నాను. వాడిమాట చప్ప
రించేసి, మీరు అయిదారు వందలు వదులుకోడానికి ఆరీతిగా
టోపీపడే బాపతుకాదని తెగేసి చెప్పేశాను. చాలా సేపు
సంప్రతించాం, అతను సేనలో జేర బోతున్నాడు. గుర్రం కొను
క్కోడానికట, వంద కావాలన్నాడు.

క — పోనీ అది పారేద్దాం.

మా — గుర్రానికి జీనూ దిబ్బా అవీ కావద్దూ! వాటికి
ఓ యాభై అవుతుందిట.

క — నూటయాభయ్యా? అబ్బో! అయినా సరే ఇత్తాం.

మా — తమరు ఆగాలి. ఆగి ఒకటి ఆలోచించాలి. వాడికి
నౌఖరున్నాడు.

క — సరిసరి. వాడికి నౌఖరోటా?

మా — అవునండి. ఆ నౌఖరుకి కొనేగుర్రం యాభై పెడితే
గాని రాదు.

క — యాభై కాదు, సరిగదా రోఖీ యివ్వను. వాడినౌఖ
రుకి గుర్రమూ! వాడి నౌఖర్ని నడవమను, వెధవని! నడిచి వల్ల
కాట్లోకి వెళ్ళమను, ఉరెట్టుగోమను. నౌఖరువాడికీ అంటూ,
ఖర్చేమీ యివ్వను.

మా — అదేమిటండీ!

క — వాడెవడో పోనిస్తుంక.

మా — నౌఖర్ని నడవమన్నారా?

క — నడవమను, రోగమూ, లేకపోతే దొర్లమను వాణ్ణి

యజమాన్నీ కూడా వంతులప్రకారం!

మా —అయ్యా ఇంతస్వల్పంలో వెనక్కితియ్యకండి, పారెయ్యండి, న్యాయశాస్త్రపు కోరల్లో చిక్కుగోకండి, మీరు జ్ఞానులు.

క — అబ్బ, సరేనోయ్, ఇవీ ఇస్తాను.

మా — చివరికి అతనేమన్నాడూ! సామానునిమిత్తం ఒళ్లు కంచర గాడిద కూడా కావాలన్నాడు.

క — ఎమో! వాడి కంచరగాడిదా వాడూ నాశనంగాను! మనకి మరీ అవుతుంది. మనం దావాకే వెడదాం.

మా — అయ్యా, క్షమించి ఒప్పుగోండి.

క — ఛీ, ఛస్తే ఒప్పుగోను.

మా — అయ్యా!! కాస్తంత కంచరిగాడిదగురించి అంత పట్టడితే ఎల్లాఛస్తాం చెప్పండి!

క — ఛీ మామూలు గాడిదకుడా ఒప్పుగోను.

మా — నిదానించి, చెప్పిందివినవయ్యా...కంచరగాడిదా!

క — అబ్బెబ్బే అసలు వద్దయ్యా, గాడిదా!

మా — పోనీ చిన్నరకం ఇంచక్కటి గాడిదని కొనుక్కొ మందాం.

క — అబ్బే, ఛీ, దావా వేసెయ్యడమే.

మా — దావా తేలికనిగావును మీరు తెగమురిసి పోతున్నారు. పిటీషన్లు, నోటీసులు, వాయిదాలు, న్యాయస్థానాలు, సాక్షులు, న్యాయవాదులు, గుమాస్తాలు, న్యాయకర్తలు, రాజీ

బెదిరింపులు, ఘోరాలు, అప్పీళ్లు ఇల్లాగ్గా సవాలక్ష వ్యాపారంలో దిగితే ఒకమాటే తేలడం! దావా శత్రువుకైనా వద్దు! దావామాట తల్చుగుంటే నాకు జన్మచాలించాలని ఉంటుంది.

క — ఆమాట నిజమే నయ్యోయ్! పోనీ ఆదిక్కుమాలి కంచరగాడిదకోసం ఎంత కావాలంటాడు వాడూ!

మా — అబ్బే, ఒఖ్ఖ ఇరవైయండీ! ఇంతెందుకూ? అంతకీ కలిపి రెండువందలు.

క — రెండువందలా?

మా — ఇంతే.

క — అబ్బే, కోర్టుకెడితేనే నయం. (అని పచారుచేస్తూ ఆలోచిస్తాడు.)

మా — సుళువు బలువులు చూసుగోండి.

క — చూసుగున్నాను, పోదూ.

మా — వ్యాజ్యంలో దిగితే మరి ఇవతలకి రాలేరు.

క — వ్యాజ్యం వేసి తీరుతాను.

మా — వ్యాజ్యానికి వెళ్లడం అంటే ఇదేమన్నా చేతులు ఝాడించుగుంటూ భోజనానికి వెళ్లినట్టు వెళ్లడం అనుకున్నారా! ప్లెయింట్లకి, సమన్లకి, సలహాలకి, వాయిదాలకి, నకళ్లకి, బత్యాలకి, సాక్షులకి, వకీళ్లకి, ప్రతినిధులకి, కోర్టు ఫీజుకి, లంచాలకి, మామూళ్లకి, ఇల్లాగ్గా బోలెడోయ్యాలి. నేను లెఖ్ఖవేశాను. వేస్తే, ఇప్పుడు మీరు దావాకి వెడితే అధమం మూడువందలు చేత్తోపుచ్చుగోవాలి. ఆదుర్దా, ఇబ్బందీ, కష్టమూ, శ్రమా,

జంఝూటనా అవన్నీ అల్లాడుండగా! చివరికి నెగ్గుతామోలేదో! నేనైతే ఇప్పుడు రెండుకాదు మూడువందలైనాసరే గుమ్మరించేసి, దావా మానేస్తాను.

క — నాపక్షం న్యాయం ఉందయ్యా! నాకు ఎదర ఏ లాయరు రాగుతాడూ?

మా — మీ మాట సరే, నేనైతే దావా మానేస్తాను.

క — రెండువందలు నేనివ్వను.

మా — (R F కేసి చూసి) ఇదుగో! నే చెప్పినబ్బాయి, మీకోడలికి అన్న!

క — బాబోయ్, పొడుస్తాడేమో! (అని L. F. కి పరిగెట్టి వెళ్ల బోతాడు.)

మా — (కదంబాన్ని తీసిగబ్బిL. F. దగ్గిర L. కేసి తిప్పి కూర్చోపెడతాడు.)

[R F నించి సోల్జరు వేషంలో తలుపులు వస్తాడు.]

త — (టకటకలాడుతూవచ్చి) ఏయ్. డాం. బ్లెడీ ..... వేనూ టంగ్రడి...

మా — వేణుతంగ్రడి కదంబంగారాండీ, ఎంకకండీ!

త — ఏయ్, డాం సిస్టర్ పెళ్ళి రద్దూ...కోర్ట్...ఏయ్ .. టు హండ్రెడ్ ...

మా — మీచెల్లెలి పెళ్లి రద్దుచేసుగోడానికి కోర్టుకి వెడతారోలేదో ాసండి, మీరు అడిగిన రెండువందలూ ఇవ్వారట. అది మరీఎక్కువ పొమ్మంటున్నారు.

త - ఏయ్ (అని చప్పుడుచేస్తూ కత్తిలాగుతాడు)

మా - బాబ్బాబు ! ఆకత్తితో పొడవకండి.

త - ఆషెలో కన్పిస్తే...ముక్కల్ చెక్కల్...

క - (కళ్లు చేతుల్తో కప్పుగుంటాడు.)

మా - ఏమండోయ్, పోల్జరుగారూ ! మీాఊహ ఏముటో గాని, వేణుగారి తండ్రి ధైర్యశాలండీ, మీాకు జంకేరకంకాదు.

త - ఆయ్...డాం, రాస్కెల్... ఆ రోగ్నీ చుపించు ...పొడ్చేస్తా...

మా - (L F కి చూపిస్తూ) ఇక్కడుంటే నాండీ, చూపించడానికి, ఇదుగో ఇక్కడ లేడండి.

త - ఆయ్, డాం, దేర్...

మా - ఓహో ! ఈ మనిషాండీ, ఈ మనిషి వేరండి. ఈయన మరోడూ.

త - స్నేహితుడా చెప్పా !

మా - స్నేహం కాస్తైనా లేదండి. పైగా వేణుగారి తండ్రికి ఈయన గొప్ప శత్రువు [illegible]

త - శత్రువా.

మా - అవునండీ.

త - [illegible] [illegible] అక్కాండీ [illegible]

సెత్రువా ! ఏంటో సూ.

మా - నిశ్చయంగానండి.

క - (భయపడడం నటిస్తాడు.)

మా — ఈ చుట్టుపట్ల మీ ఆటలు సాగవండి.

త — షటప్, డామిట్, వేనూటంబ్రీ ఎక్డా ...

మా — ఎక్కడుంటేమండీ, ఆయన జాగ్రత్తమీద ఆయ నుంటారు. ఆయనకీ బంధువులూ స్నేహితులూ నౌకర్లూ ఇల్లా బోలెడుమంది ఉన్నారు. వాళ్లంతా ఆయనపక్షం దెబ్బ లాడతారు.

త — (L M కేసి నడిచి L కేసే తిరిగి నిలబడి) ఏయ్, డాం, రక్టం, యుఢం, యేనుటంబ్రీ చుపించు, పొడ్చేస్టా, టక్షానం. ఇక్ డా! వాడీస్నేహిటుల్ ఇగ్గో రండీరా. వన్, టీస్కో (హా అని లోపల కేక)! టూ, పుచోక్ (అయ్యో అని అరుపు) త్రీ, చచోక్ (లోపల ఏడుపు)! ఫోర్ హుం (లోపల మూలుగు)!

కత్తులూ కర్రలూ తగిలినచప్పుడు వినిపిస్తుంది. కొంత ఎరుపు రంగు అక్కడ పారపోసి, తలుపులు R M కి వెళ్ళిపోతాడు)

మా — (కదంబం దగ్గిరకెళ్ళి) స్వామీ రండి.

క — (కళ్ళుమూసుకునే ఉండి) వాడు వెళ్ళాడా? వెధవ, మరీ కిరాతపశువులా ఉన్నాడే!

మా — మీరు అదృష్టవంతులు గనక కళ్లు మూసు కున్నారుగాని, నాకళ్ళ ఎదట నలుగుర్ని పొడిచి చంపి ఈడ్చుకుపోయాడు. అదుగో చూడండి రక్తం, మీ రొండు వందలకీ దణ్ణంగాని ఎంతమంది ప్రాణం పోయిందో చూడండి. మరి నాకు సెలవు.

క — (లేచి, వణుకుతూవచ్చి) మాలోకం !

మా — అయ్యో !

క — నేను ఆ రొండువందలూ ఇచ్చేస్తాను.

మా — చాలా సంతోషం. మీరు తెరిపిని బడ తారు, ఇవ్వండి.

క — సొమ్ము నా జేబులోనే ఉంది, వెళ్లి ఇచ్చేద్దాం, నడు.

మా — నాచేతి కివ్వండి.

క — నీచేతి కెందుకూ ?

మా — సరే మీకు మతిపోయినట్టుంది. ఇప్పుడేగా మీరు వేణుతండ్రికారని నేను చెప్పిందీ ! అదీకాక, మీరే అసలాయన అని తెలిస్తే వాడు ఇంకా కక్కమంటాడు.

క — మంచిమాటే. నిజమే కాని, సొమ్ము ఎవరి కిస్తున్నామో వాణ్ణే చూడద్దూ.

మా — అంటే నన్ను నమ్మరన్నమాట !

క — అబ్బెబ్బే, అదికాదదికాదు.

మా — ఆఁ పోదురూ మీ లెఖ్ఖేమిటి ! నన్ను నమ్మితే నమ్మండి, లేకపోతే మానండి. రెండింటల్లో ఏదో ఓటే ! తండ్రీ కొడుకులసఖ్యతకోసం తంటాలు పడడంతప్ప మరోటి నా హృదయంలో లేదుగదా ! నేనే మిమ్మల్నిదగా చేస్తున్నానని ఇంకా మీకు బెదురుంటే, మరోణ్ణి కుదుర్చుకోండి, ఈ బందలోంచి మిమ్మల్ని ఉద్ధరిస్తాడు.

క — అయితే పుచ్చుగో.

మా — వద్దండీ, సొమ్ముదగ్గిర మాత్రం నన్ను నమ్మకండీ. ఇంకోణ్ణిచ్చి పంపుదాం.

క — (సొమ్ముతీసి) అబ్బ, ఇదుగోనోయ్.

మా — అబ్బ, మీకు చెప్పినా తెలియటంలేదే! నన్ను నమ్మకండీ! మీ దగ్గిర్నించి ఇంతోటి సొమ్మూ నేను కాజేస్తానేమో, ఎవడు చూడొచ్చాడూ!

క — ఏదో జాగ్రత్తకోసం అన్నాను. పుచ్చుగుండూ మళ్ళీ మళ్ళీ అడిగించుకోక! ఏమైనా, మాలోకమోయ్, వాడిదగ్గిర గట్టి రశీదు పుచ్చుగోయేం?

మా — దానికభ్యంతర మేమిటీ? వాడు వ్యవహారించేది మూర్ఖుడుతోనా నాతోనా! (అని సొమ్ముతీసుగుంటాడు.)

క — ఇంటికెళ్ళి నేను నీకోసం కనిపెట్టుగుని ఉంటాను.

మా — రూఢిగా వస్తాను, నడవండి. (R M కి చూపిస్తూ) వాడల్లా వెళ్ళాడు. (L F కిచూపించి) మీరు ఇల్లా దయ చెయ్యండి.

క — (L F కి వెళ్ళిపోతాడు.)

మా — అమ్మ! ఇక్కడికి ఇతొణ్ణి పిండడం అయింది. ఇక ఆ గరటయ్యగారి దగ్గిర్నించి లాగాలి. (R F కి పోతాడు.)

[తెర]

రంగం - 4.

(మాలోకం L F నించి వచ్చి కి తిరిగి, ఏడుపు మొహం తెచ్చుగుని)

అయ్యో దైవమా! ఎంత ఆపత్తు, ఎంత దారుణం! ముఖ్యంగా తంత్రిగారిది (అనేసరికి గరటయ్య R F నించి రంగంమీదికి వచ్చి, నిర్ఘాంతపోయి వింటాడు.) ఎంతదురదృష్టం! అయ్యో! గరటప్రభూ! మీరిప్పుడు ఏగంగలో దిగుతారో!

గ — (భయంతో నోరు తెరిచి ఏమిటి చెప్మా ఇదీ అన్నట్టు చూస్తాడు)

మా — ఆ గరటయ్యగారి కోసం నేనిప్పుడు ఎక్కడని వెతగనూ!

గ — (సమీపించి) ఏమిటి, మాలోకం, ఏమిటీ?

మా — (ఇటూఅటూ పరిగెడుతూ, గరటయ్యగారి రాక గమనించనట్టు నటిస్తూ) గరటయ్యగారిన్ని ఎల్లా కలుసుకోవడం, ఆయనతో ఎట్లాగు చెప్పడం?

గ — ఏమిటేమిటి?

మా — (మూలుగుతూ) ఎంత వెతికినా ఆయన దొరకలేదు గదా!

గ — ఇక్కడున్నాను.

మా — (కుసిల్లుతూ) ఎక్కడేనా దాక్కున్నారు గావు నాయన!

X — ఇక్కడుంటే నే (దగ్గిరికెళ్లి) ఏయ్ ఇదుగో, ఉన్నాను, నీకు కళ్లు కనిపించటం మానేశాయా?

మా — అమ్మ, దణ్ణం. మీరేనా? ఇంతవరకు కనిపించారు కారుగదా!

X — చాలాసేపణ్ణించి ఇక్కడే ఉన్నాను. ఏమిటీ గొడవ?

మా — (గుటక వేస్తూ) మరండీ...

X — ఊఁ

మా — మీ అబ్బాయుండీ..

X — ఊఁ .. మా అబ్బాయి...

మా — విపరీతమైన దురవస్థలో పడిపోయారండి.

X — ఏమిటది, ఏమిటదీ?

మా — చాలా విచారంగా ఉన్నారు. మీరు తెగతిట్టి పోశారట—అయినా నన్నూ బాయింటుగా! ఓడల రేవుదగ్గిరికి షికారువెళ్లాం. రేవులోకి ఓతురకఓడ వచ్చింది. ఒక యువకుడు మమ్మల్ని పిలిచి, తమ ఓడమీదికి తీసికెళ్లి, మన్నించి, ఫలహారాలు పెట్టాడు.

X — బాగా దివ్యంగాఉంది. అందుకు ఏడవడం అవసరం ఏమిటీ?

మా — వస్తున్నా, తొందరపడకండి! ఫలహారాలు అయ్యేసరికి మేం నడిసముద్రంలో ఉన్నాం. నన్ను దింపి తొట్టిపడవలో ఎక్కించి గట్టుకి తోసేసి మీదగ్గిరికెళ్ళమన్నారు.

X — మా అబ్బాయెమో మరీ!

మా — మీ అబ్బాయిని ఖైదీగా తీసుకు పోతున్నారు. వెయ్యిరూపాయిలిస్తే వొదిలి పెడతారట.

గ — వెయ్యిరూపాయిలా ?

మా — మరేనండి ! పైగా రొండు గంటలు మాత్రమే గడువిచ్చారు.

గ — అయ్యో ! ఆద్రోహి నా నడుం విరిచేశాడే !

మా — మీప్రియపుత్రుణ్ణి మీరు విడిపించకపోతే అతడికి జన్మదాస్యం రాసింది.

గ — ఆ ఓడ తగలెయ్యా, ఆఓడ ఎందుకెక్కాడూ మా వాడూ !

మా — మొదట ఏముటో అనుకున్నాం.

గ — సరే, మాలోకం ! గబగబాపరిగెట్టి వాడివెనకాలే పోలీసుల్ని పంపిస్తున్నానని చెప్పు.

మా — అక్కడికి నే నెల్లా వెళ్ళడం? పైగా నడిసముద్రంలో పోలీసు లేమిటండోయ్ ! హాస్య మాడుతున్నారా ?

గ — అసలా ఓడ ఎందుకెక్కాలి మా వాడూ, అంటా !

మా — ఒక్కొక్కప్పుడు దిక్కుమాలి కర్మం అల్లా తోసుకు పోతుంది మనుషుల్ని.

గ — మాలోకం ! ఈ విషయంలో నువ్వు విశ్వాసంతో పనిచెయ్యాలి.

మా — చెప్పండి, ఏంజెయ్యమన్నారో !

గ — నువ్వెళ్ళి, మావాణ్ణి పంపెయ్యమనిన్నీ, సొమ్ముపోగు

చేసి నేను పంపేవరకూ మా వాడికి బదిలీగా నువ్వు ఉంటా ననిస్నీ, వాడితో చెప్పి అక్కడుండు.

మా — అయ్యో! మీరేం మాట్టాడు తున్నారో మీరెరగ రండీ! వాడు మూర్ఖుడుటండీ, మీ అబ్బాయిగారికి బదులుగా నాబోటి వాజమ్మనాఖరు ఉంటానంటే ఒప్పుగోడానికీ!

X — అసలు మావాడు ఆఓడ ఎందుకెక్కాలీ, అంటా!

మా — ఏదో దురదృష్టం అని చెప్పానుకాదండీ! గడుపు రెండు గంటలే, జ్ఞాపకం ఉంచుగోండి.

X — ఎంత అడుగుతున్నాడూ?

మా — ఒఖ్ఖ వెయ్యి.

X — వెయ్యి నాణాలే! నాణాలు అంటే చిళ్ళ పెంకు లను కున్నాడా! వాడికి గుండెఉందా!

మా — చూసిగాని చెప్పలేమండి.

X — వాడికి వెయ్యంటే ఎంతో తెలుసా?

మా — తెలియకేమండీ! పదివందలన్న మాట.

X — ఆమాటే. పదివందలూ కుళ్లుకాలువలో దొరుకుతా యనుకున్నాడా వాడు!

మా — కొందరికి సబబు ఉండదండీ.

X — అసలు మావాడు ఆ ఓడ ఎందుకెక్కాలీ, అంటా!

మా — అబ్బ! ఆమాట ఎన్నిమాట్లూ! ఆ ఓడమాట అల్లాఉంచి, ముందు కుర్రాడిమాట చూసుగోండి. మీరూరు కుంటే అతడు మరిరాడు. గడువు ఆట్టేలేదు. (పైకిచూస్తూ,

చేతులెత్తి) అయ్యో! స్వామీ, బాచిగారూ! మీకూనాకూ ఆఖరి చూపులు అయిపోయినాయా? ఈపాటికి మీకు సంకెళ్ళు వేస్తూంటారా? దైవసాక్షిగా నేను యథాశక్తి మీ విడుదలకోసం యత్నిస్తున్నాను. మీతండ్రిగారికి మీమీద ప్రేమ లేక పోబట్టి మీరు దూరం అయిపోతున్నారు గదా! మీ కర్మంకొద్దీ మీ కెల్లాంటి తండ్రి జన్మించారండీ!

గ — ఒక్కక్షణం, ఉండు మాలోకం! సొమ్ము తెస్తాను.

మా — త్వరగా తెండి. మళ్ళీ ఆలస్యం అయిపోతుందేమో!

గ — వెయ్యినా అన్నావు?

మా — అవునండి, వెయ్యి.

గ — అబ్బా, వెయ్యా! (అంతా అన్నట్టు)

మా — మరే, వెయ్యే! (స్వల్పం అన్నట్టు)

గ — అసలు మావాడు ఆఓడ ఎందుకెక్కాలీ, అంటా!

మా — మాబాగా అన్నారు, ఈమాట! త్వరగా తెండి.

గ — ఏ కారు మరోచోటికి వెళ్ళిఉండకూడదూ!

మా — నిజమే. దబ్బున పట్రండి.

గ — వెధవ ఓడా ఏదూను!

మా — (తనలో) అబ్బ! ఆ ఓడ ఈయన గొంతికలో చిక్కడింది.

గ — ఇనుగో, మాలోకం! చూడూ! అన్నట్టు జ్ఞాపకం వచ్చింది! కొంత బంగారం పిరాయించగా, సొమ్మొచ్చింది. జేబులోనే ఉంచి. ఇంతలోనే అది ఉడాయిస్తుందనుకో లేదు

సొమ్ముపైకితీసి, ఇచ్చేటట్టునటించి) కాని, నువ్వు మరిచి పోకుండా ఆబడ నాయకుడితో 'ఒరేయ్, నువ్వు లుచ్ఛావి' అని నే నన్నానని చెప్పు.

మా — (చెయ్యిపట్టి) చిత్తం.

X — "నువ్వు పరమ లుచ్ఛావి కూడానూ" అని నేనన్నానని చెప్పు.

మా — (చెయ్యి అల్లానేపట్టి) చిత్తం.

X — 'గుండెల్లేని పచ్చిప దొంగవు' అన్నానను.

మా — ఇంకా చాలా అంటాలెండి.

X — "నాకు నువ్వు దొరికావంటే, నిన్ను నేను తినేస్తా" అని అన్నానను.

మా — చిత్తం.

X — (సొమ్ము పొరపాటున లాగ దాచుగుని) త్వరగా వెళ్ళు, వెళ్ళి, అబ్బాయిని తీసుగురా (అని R F కి వెళ్ళబోతాడు)

మా — ఏమండోయ్, అయ్యా!

X — ఏం?

మా — సొమ్మేదండీ?

X — ఏం, నీకివ్వలేదూ?

మా — చూశారా, చూశారా, మళ్ళీ మీరే దాచేసుగుని!

X — ఔరా, దుఃఖంకాదూ, మనస్సు మనస్సులోలేదు. (ఇస్తూ) ఇదుగో!

మా — నిజమే మరి, పాపం.

X — వెధవ ఓడ, దిక్కుమాలి యువకుడు ! వీడిఫలారం నాశనంగానూ ! ఇంతకీ, అసలు మావాడు ఆఓడ ఎందు కెక్కాలీ, అంటా ! (అంటూ R F కి నిష్క్రమిస్తాడు.)

మా — అమ్మ ! ఈవెయ్యీ ఈయనకి మళ్ళీచేరవు. అంచేత నామీద ఋణం నిల్చిపోతుంది. నేను ఋణం అట్టే పెట్టుగోను. నన్నుగురించి ఈయన తనకొడుకుతో చెప్పిన అబద్ధానికి, వడ్డీతోసహా ముట్టచెప్పేస్తాను. [L F నించి వేణూ బాచీ వస్తారు.]

వే — ఏం మాలోకం ! ఏమైంది, కాయా, పండా ?

బా — నా బాధ తొలిగించడానికి ఏం చాశావు, మాలోకం !

మా — (వేణుతో) ఇదుగో మీరెండువందలూ !

వే — ఆహా, మాలోకం ! ఎంతిసౌఖ్యం ప్రసాదించావు !

మా — (బాచితో) మీ కేమీ చెయ్యలేకపోయాను.

బా — (వెళ్లిపోతూ) అయితే ఇక నాకు కస్తూరి దక్కదు, మృత్యువే గతి.

మా — ఆగండాగండి. అబ్బ, మీకెంతతొందరండీ ?

బా — మరి నాకు మరోదారిలేదుగా ?

మా — ఇదుగో, మీరుకోరిన సొమ్ము !

బా — ఇప్పుడు నాకు జీవం పోశావు.

మా — కాని, ఒఖ్ఖషరతుపెట్టి మరీ ఇస్తున్నాను, మీకీ

సొమ్ము! అదేమిటంటారా, మీనాన్నగారు నామీద ఎత్తు వేశారు. ఆయనమీద నేను కసితీర్చుకుంటాను. అందుకుమీరు ఒప్పుగోవాలి.

బా — నీ యిష్టం వచ్చినట్టు, కానీ !

మా — సాక్షి ఎదట ఒప్పుగుంటున్నారన్నమాట.

బా — ఓ.

మా — (అప్పుడు సొమ్ముతీసి) అయితే, ఇదుగో, వెయ్యా తీసుగోండి.

బా — (L Fకి పరిగెడుతూ) వెంటనే పరిగెట్టి నాప్రేమ మూర్తిని దక్కించుకుంటాను.

[నిష్క్రమిస్తూన్న బాచికేసి మాలోకమూ వేణూ చూస్తూండగా, తెర]

రంగం - 5

(ఇంకో వీధి)

(L F నించి మాలోకం వస్తాడు)

మా — (L F నించివచ్చి వెనక్కితిరిగి) రండమ్మారండి.

కస్తూ — (అతని వెనకాల, కొంచెం భయమూ బెదురూ నటిస్తూ, కోయవేషంలో కస్తూరి వస్తుంది)

మా — అమ్మా, మా యజమాని మిమ్మల్ని కొనేశారు.

కస్తూ — దాసీగానా ?

మా — కాదండి, బాచిగారు మా అయ్యగారు, మీరు మా అమ్మగారు.

కస్తూ — వారు మళ్ళీ వెనక్కి వెళ్ళిపోయారేం?

మా — మిమ్మల్ని పెంచినవాళ్ళు, ఏదో రహస్యం చెబుతాం, రమ్మన్నారట. ఇప్పుడే వస్తారు.

కస్తూ — ఈలోపున మరి నన్నెక్కడుండ మన్నారు?

మా — మా యజమానిగారికి వేణుగారని ఒక స్నేహితుకున్నాడు.

(R F నుంచి తలుపులు వస్తాడు.)

కస్తూ — (L F కి వెళ్ళిపోడానికి యత్నిస్తుంది.)

మా — ఫరవాలేదు, ఆగండి. ఇతను మనలోవాడే, ఆ వేణుగారికి నౌఖరు. వేణుగారు ఈమధ్యనే కర్పూరం అనేపిల్లని పెళ్ళి చేసుగున్నారు. మీరు ఆ అమ్మాయి దగ్గిర కూచుందురుగాని.

కస్తూ — సరే. అదిసరేకాని, మీ యజమానిగారి తండ్రికి చాలా పైత్యం అని విన్నాను.

మా — మరే. మీ మామగారు గిరటయ్యగారికి! ఆయన పైత్యంమాట నిజమే. ఆ పైత్యం మేం విరిచేస్తాం లెండి.

కస్తూ — అది సరిగాని, మాలోకం, నువ్వేదో ఇంద్రజాలం పన్ని ఆలోభి దగ్గిర్నించి సొమ్ముల్లాగేశావుట. ఏదీ, చెప్పు, వింటాను.

మా — అదాండీ! మనతలుపులు అదంతా నాకంటె బాగా చెబుతాడు. తలుపులూ, ఈవిడకి ఆవృత్తాంతం చెప్పవయ్యా!

త — (ఓ, అల్లానే అన్నట్టు తలఊగిస్తాడు.)

మా — తలుపులూ, ఈవిణ్ణి తీసిగల్లి కర్పూరంగారికి అప్ప గించు. వెళ్ళండమ్మా, నాకిక్కడరాచకార్యం ఉంది. వస్తాను.

(L F కి కస్తూరీ, తలుపులూ వెడతారు.)

(క్షణంఆగి సంచీ కర్రా ఓమూల జాగ్రత్త చేసి R F కేసి చూసి) అరుగో, గరటయ్యగారు దయచేస్తున్నారు.

గ — (R F నించివస్తూ ఆదుర్దాతో) ఏం మాలోకం! ఏమైంది మావాడివిషయం?

మా — ఆయన్ని క్షేమంగా తీసుగొచ్చేశానండి.

గ — (సంతోషంతో) అమ్మయ్య!......

మా — కానండీ,

గ — మరేమిటే?

మా — మీరు ఊహించుగోలేనంత అపాయం మీకు రానై ఉంది. మీరు ఇంట్లో పడిఉంటే ఎంతబాగుండేది!

గ — ఏమిటా అపాయం?

మా — చాలామంది మీకోసం వెతుకుతున్నా రిప్పుడు.

గ — నాకోసమా?

మా — మరే. మీకోసమే.

గ — ఎవరెవరు?

మా — ఎవరా? వేణుగారు పెళ్లిచేసుగున్న పిల్లకి అన్న ఉన్నాడు ఒకడు. వాడు ఒక ఊహాలో పడ్డాట్ట. ఏమనంటే, ఆ పెళ్లిరద్దుచేసి, మీపిల్లని వేణుగారికిచ్చి వివాహం చెయ్యా

లని మీరు ఆలోచిస్తున్నారని. మీమీద పూర్తిగా కసితీర్చు గోవాలని వాడి ఆలోచనట. వాడు సోల్జరు. వాడి స్నేహితు లంతా సోల్జర్లే. వాళ్లంతా మీకోసం చెట్టూపుట్టా గాలించే స్తున్నారు, ప్రతీవాణ్ణీ వాకబుచేస్తున్నారు, మీయింటికి వెళ్ళే దార్లన్నీ కాసేశారు. మీరు ఇంటికి ఏదార్ని వెళ్ళినా వాళ్లకి దొరికిపోతారు.

గ — (భయంతో) నాకు దారేమిటి, మాలోకం ?

మా — నాకూ తోచటంలేదండీ, దిక్కుమాల్ది. నాకూ నఖ శిఖపర్యంతం వొళ్ళు కంపించి పోతోంది......... (ఏదో విని నట్టు నటించి) బాబోయ్ ఉండండి.

గ — (R F కి వెళ్లి వణుకుతూ నుంచుంటాడు.)

మా — (నలుముఖాలా తణిఖీచేసి వస్తాడు.)

గ — ఎవరు వచ్చారు మాలోకం ?

మా — అబ్బే, నేననుకున్నాగాని, ఎవరూలేదండీ.

గ — నన్ను రక్షించే ఉపాయం ఏదైనా చూసి పెట్టవ్, మాలోకం !

మా — ఒక ఉపాయం తోస్తోంది గానండి, అది పన్నితే నేనుకుడా తన్నులు తినాలి.

గ — నువ్వు నమ్మిన నౌఖరువి. నువ్వేంతిన్నా సరేగాని, నన్నుమాత్రం విడవాడకు, నీకుపుణ్యం ఉంటుంది.

మా — నేను చెయ్యగలది యావత్తూ చేస్తాను. మీకు ఏదో కొంతచెయ్యకుండా మిమ్మల్ని వొదిలిపెట్టడం అనేది

నాకు చాలా అధర్మంగా తోస్తోంది.

X — నీ సాయం నే మరిచిపోను. నీకు బహుమతీ ఇస్తాను.

మా — ఏం బహుమతీ ఇస్తారు?

X — ఇదుగో ఈకోటు ఇంకా బాగా చిరిగిపోయి నాకు బిగువు అవుతుందేం, అప్పుడు తక్షణం ఇచ్చేస్తాను, నీకు.

మా — మీ ఔదార్యం మరెవరికీరాదు! సరేలెండి. ప్రస్తుతం నా దగ్గిర ఓసంచీ ఉంది. మీరిందులో దూరి కూర్చోవాలి. (అని, దిక్కులు చూస్తాడు.)

X — బాబోయ్, ఎవరేనా వచ్చేస్తున్నారా!

మా — లేదు లేదు, మీరు కదలకూడదు. మిమ్మల్ని మూటగట్టి నేను మోసేస్తాను. సంచీలోది గడ్డో చెత్తో అనుకుంటారు, తీరిపోతుంది. అల్లా మిమ్మల్ని శత్రువుల మధ్యనించికుడా దాటించేసి, ఇంటో పడేస్తాను. పడీపడడంతోటే మనం పెడీముని తలుపులు బిడాయించేనుగుని, లోపల్నించే పోలీసులకి కబురంపుదాం.

X — (ఇష్టంగా) మహామంచి ఆలోచన!

మా — వీలైన వాటిల్లోకల్లా మంచిది. మీకే తెలుస్తుంది. (తనలో) ఆడిన అబద్ధానికి ఫలితం కనబడుతుంది.

X — ఏమిటి అంటున్నావ్?

మా — ఏముందీ! శత్రువులు మనవశం అవుతారని! లోపలికి కూచోండి, కనిపించద్దు కిక్కురుమనద్దు. ఏం జరిగినాసరే!

X — కదలకుండా, మెదలకుండా కూచుంటాను. (అని సంచీలో ప్రవేశిస్తాడు.)

[సంచీలో R F దగ్గిర, గరటయ్య మొహం సభవాళ్ళకి కన పడేటట్టున్నా, రంగం మీద వాళ్ళకి ఏమీ కనిపించకుండానూ ఉండాలి.]

మా — దాక్కోండి. ఒకడొస్తున్నాడిట్లా.

— (స్వరంమార్చి) హాకే, అల్లా! ఘర్టయ్యానీ సంపీయేస్టా, హెక్డా ఉన్నాడ్ దయాసేసీ సూపండి, రా

— (తనుగా) మీరు కదలకండీ.

— (స్వరంమార్చి) హాడ్గో సంచీ దగ్రా మన్సీ! ఘర్టయ్యా తెల్సురా, నీకీ.

— (తనుగా) మీరు గరటయ్యగారి కోసమాండి, పాపం, వెతుగుతున్నారు!

— (స్వరంమార్చి) హాఁ!

— (తనుగా) ఎందుకండీ వారూ!

— (స్వరంమార్చి) హాక్లీ ఖొంచె సంపాలీ, ఖర్రాతో వీకాలీ, ఖత్తితో ఫొడ్వాలిరా.

— (తనుగా) సెబాసు, అవేం పన్లూ! ఆయన మర్యాద స్తుడు.

— (స్వరంమార్చి) షెంషేర్, ఆడూ బైతు, మురుగం, సైతాన్.

— (తనుగా) ఒఖ్ఖనాటికి అల్లాంటివారు కారండి.

— (స్వరంమార్చి) నీకీ షేప్నఘుంరా వాడూ ?

— (తనుగా) అవునండి.

— (స్వరంమార్చి) షరే, ఖావోరా, ఖావోరా, ఖావో... షలాం షలాం! (అంటూ కర్రపుచ్చుగుని సంచీని కొత్తూ)

— (తనుగా) బాబో, కొట్టకురా, బాబో, కొట్టకురా! (అని మామూలు గొంతికతో ఏడ్చినట్టు నటిస్తాడు.)

X — (బయటికిచూసి) అయ్యో, మాలోకం! ఇది నేను భరించలేను.

మా — (ఏడుపు ముఖంతో) అబ్బ, నన్ను మాచెడ్డదెబ్బలు కొట్టాడండి. ఒళ్లు పచ్చిపుండైంది.

X — ఏడిసినట్టుంది, నన్నూ కొడతా!

మా — (మూలుగుతూ) అబ్బ, క్షమించాలి, నన్నేనండీ.

X — ఏమిటి నీ ఊహ? దెబ్బలబాధలు నాకుకలిగితేనే, ఇప్పుడుకూడా ఇంకా అల్లానేఉంది.

మా — అబ్బ, కాదండీ! ఆ కర్రచివరభాగం మీ మీద పడిందేమో!

X — అయితే నువ్వు కొంచెం దూరంగా నుంచోపోయావా వాదిలిపోనూ!

మా — (R B కేసి చూస్తూ, గరటయ్యని సంచీలోకి తోసేసి) వెళ్ళండి, దాక్కోండి మరోడొస్తున్నాడు. వీడు నిజంగా చంపేస్తాడు. (స్వరంమార్చి) ఏయ్, డాంబెగ్గర్, గర్టయ్యా వేర్ ?

(తనుగా) బాగా, దాక్కోండి.

(స్వరంమార్చి) ఏయ్, మ్యాన్, నీవు చుపించు.

(తనుగా) గరటయ్యగారు ఎక్కడున్నారో నేను ఏమీ ఎరగనండీ! ఎందుకండీ ఆయనా?

(స్వరంమార్చి) బుర్రపైనా స్టిక్ పెడ్తాం, ఛెస్ట్‌లో కత్తి పెడ్తాం, అంతే.

(తనుగా) ఆయన్ని పొడిచి చంపుతారాండీ! అయితే క్షమించండి, నే నెరగను.

(స్వరంమార్చి) ఆ సంచీ, వాట్?

(తనుగా) ఈసంచియా అండీ,నాబట్టలున్నాయండి,ఇందులో!

(స్వరంమార్చి) ఓ డ్రెస్! నిజం నాట్ నిజం? చుపించు.

(తనుగా) వీల్లేదండి! నాబట్ట లిప్పుడే ఇస్త్రీచెయించాను. పైకి తీస్తే వాసిపోతాయండి.

(స్వరంమార్చి) యూ, డాం, టేక్ దట్, దట్ దట్... గుడ్ బై.

(అని, సంచీని బాత్తూ, గొల్లుమని అసలు స్వరంలో తనకే దెబ్బలు తగిలినట్టు గోలచేస్తాడు మధ్యమధ్య.)

X—(తలపైకిపెట్టి) అబ్బ! నా ఎముకలు పొడుంఅయినాయి.

మా — నేను చచ్చేపోతున్నాను.

X — నువ్వు మాట్లాడుతూంటే, నా వీపు బద్దలుకొట్టాడేం వాడూ?

మా –(గరటయ్యకి కనపడేటట్టు భయం నటించిR B కేసి చూస్తూ) తరవాత చెబుతాను దాక్కోండి. ఈమాటు ఇద్దరు ముగ్గురు వస్తున్నారు.

గ — (భయపడి, దాక్కుంటాడు.)

మా — (కీచుగా) గర్టయ్యా ఏడీ ఆణ్ణి తున్కాతున్కా సం పేస్తాం. నేన్ హిటూ హెత్కుతా! (బోసిగా) గరటాయిని ఈ కత్తితో చీరుస్తా. ఇల్లాపోయి వెతుకుతా.

(మందరంలో)ఇదుగో వాడి సాఖరు! చెప్పరా! రండ్రోయ్!

గ — (తలపైకెట్టి మాలోకం ఒక్కడే ఈగోలంతా చేస్తూ న్నట్టు కనిపెట్టి మళ్లీ దాక్కుంటాడు)

మా — (కీచుగా) ఆఁ నీకీ సెప్కాపోతే, నిన్నే బాదీ యేస్తాం.

(తనుగా) నేను చెప్పనండీ! ఏమిటి మీా నిర్బంధం!

(మందరంలో) లేకపోతే, కాస్కో——

(అంటూ సంచీమీాద కొట్టడానికి, సంచీ సమీాపించేసరికి, గరటయ్యచూసి, లేచి ఇవతలకొచ్చి)

గ — అరి, స్వామిద్రోహీ! బందిపోటూ, రాడీ! ఇల్లా ఖూనీ చేస్తావుట్రా నన్నూ!

(అంటూ తటుముకొచ్చే సరికి, మాలోకం L B కేసి పారి పోతాడు.)

గ — అరి శనివెధవా! నిన్ను పట్టిచ్చి, కాళ్ళూ చేతులూ విరగ్గొట్టేస్తాను. మొదటి రెండు మాట్లూ కూడా సందేహం వేసింది. కాని, నిజమేమో అనుకున్నాను. ఇంతా చేస్తాడని కల గంటామా! చంపేస్తా కుంకని!

[అని మాలోకం పరిగెట్టిన దిశలోనే పోతాడు. తెర]

రంగం - 6

[R B నించి నవ్వుకుంటూ కస్తూరి వస్తుంది]

కస్తూ — (గరటయ్యని చూడకుండా) అబ్బ, అబ్బ! ఎంత తమాషాగాఉందీ, వన్నాగం! కాస్త ఊపిరి తీసుగోవాలి బాబూ, నవ్వే సరికి ఆయాసంకూడా వచ్చిందీ!

గ — (L B కేసే తిరిగిఉండి) ఇంతకి ఇంతా ముట్టచెప్తా లేరా, నక్కా!

కస్తూ — (గరటయ్యని చూడకుండానే) అహహ్హా. ముసి లాడు ఎల్లా దగా వడ్డాడో! (అని ఇంకా నవ్వుతుంది)

గ — (కస్తూరినిచూసి) ఇహ్హిహ్హి. ఇదేమీ నవ్వే విషయం కాదు. నవ్వమని నిన్నెవరూ బొట్టెట్టి పిలవనూలేదు.

కస్తూ — ఎందుకు నవ్వకూడదండీ? మీ అభిప్రాయం ఏమిటీ?

గ — నా అభిప్రాయమా! ఆట్టే నవ్వక్కర్లేదమ్మా నన్ను చూసి అని.

కస్తూ — మిమ్మల్ని చూసి ఎవరు నవ్వారూ?

గ — నువ్వే! నువ్వు నా మొహంకేసి చూసి తెగనవ్వడం లేదూ?

కస్తూ — అదా! నాకు నవ్వువచ్చిన కారణం మీరు కానే కారు. ఓ కథ గురించి నాలో నాకు జ్ఞాపకం రాగా నవ్వొచ్చింది.

5

గ — కథా, జరిగిందా ?

కస్తూ — జరిగిన కథే. ఆ కథంటే నాకు ఎక్కువ మక్కువ బయల్దేరిందేమో చెప్పలేనుగాని, అంత సారస్యంగా ఎదీ ఉండదు.

గ — ఏమిటి చెప్మా అదీ !

కస్తూ — అదా ! ఓ అబ్బాయినౌఖరు ఆ అబ్బాయి తండ్రిని మాయచేసి సొమ్ములాగడం ! అహ్హాహ్హ !

గ — అబ్బాయా... నౌఖరా... మాయా...సొమ్మా ఆఁ ఆఁ...బాగా.

కస్తూ— మీరు కోరితే చెబుతాను. నాకు తెలిసిన సారస్యాలు మరోటితో చెబితేగాని నాకుతోచదు.

గ — ఎదీ చెప్పు.

కస్తూ — సంతోషంతో చెబుతాను. ఈ సంగతీ అందరికీ ఎల్లానో తెలిసి తీరుతుంది లెండి. నాసంగతీ అంతే. నన్ను నే నెరగను. నేను కోయవాళ్లల్లో ఉన్నాను. వాళ్లు తిరుగుతూంటారు. ఈ వూరొచ్చారు. ఓ అబ్బాయి నన్ను చూసి పెళ్లాడతానన్నాడు. వాళ్లు కొంతసొమ్ము ఇమ్మన్నారు. అతనిదగ్గరలేదు. అతని తండ్రి పరమలోభి. ఆయన పేరు ఎగో ఉండాలండీ, ఇట్టే మరిచిపోయానూ ! ఈ ప్రాంతంలో మట్టికూడా తినే లోభిపేరు ఎదో మీకు తెలుసా ?

గ — తెలియదు.

కస్తూ — ఆయన పేరు గమత్తుగా ఉంటుందండీ ......

రాటం...రాటీ,...గరాటీ...ఆఁ...గరాటు...కాదు, గర టయ్యా. అదే అదే ఆ ముసిలాడిపేరు. నన్ను కోరిన అబ్బాయికి ఒక నౌఖరుండబట్టిగాని, లేకపోతే ఆసొమ్ము ఆ గరటయ్య దగ్గి ర్నించి ఊడిపడకపోను. ఆ నౌఖరుపేరు మాలోకం. మాలోకం చాలా అఖండుడండీ, అతణ్ణి ఎంతేనా మెచ్చుగోవచ్చు!

గ — హోరి వాణ్ణి పాతరెయ్యా! మెచ్చవలిసిందే మెచ్చవలిసిందే! (అంటూ పళ్లుబిగించి మెచ్చుతాడు.)

కస్తూ — అహ్హాహ్హా! వాడి ఉపాయం విన్నారా! తల్చుగుంటే నవ్వొస్తుంది. (నవ్వి) వాళ్లిద్దరూ ఒక ఓడ రేవుకి షికారు వెళ్లినట్టూ, ఓ యువకుడు వాళ్లని ఓడమీదికి తీసిగెళ్లి ఫలహారం పెట్టినట్టూ, (నవ్వి) ఫలహారం అయేసరికి ఓడ నడి సముద్రంలోకి వెళ్లినట్టూ, నౌఖర్ని మాత్రం నేలమీదికి పంపేసి ఆ అబ్బాయిని వాళ్లు ఖైదీగా ఉంచేసునుగుని, వెయ్యి పట్టుగొస్తేగాని వదలం అన్నట్టూ!! (నవ్వి) మనముసిలాడూ, మనలోభీ, మనకోపిష్ఠీ మాడిపోయినట్టూ! ఆయన తనకొడుకునా సొమ్మునా వదులుకోడం అని తటపటాయించినట్టూ! (నవ్వి) నాన్చి నాన్చి భయపడి సొమ్మిచ్చినట్టూ, జవాబు చెప్పవలిసొచ్చి నప్పుడల్లా 'అసలు మావాడు ఆ ఓడ ఎందుకెక్కాలీ, అంటా!' అంటూ అతడు అదేమాటగా ఉన్నట్టూ, ఇల్లాగ్గా అద్భుతంగా ఉంది ఆ కథ. మీరు ఏమీ నవ్వటంలేదే! ఏమంటారు మీరు?

గ — ఏమంటానూ! ఆ అబ్బాయి కేవలం పనికిమాలిన

వాజమ్మ అంటాను. మహానుభావుడైన వాళ్లనాన్న వాణ్ణి చావగొట్టి చెవులు మూస్తాడంటాను. నువ్వు నీ అంతరం మరిచి పోయి గొప్పింటి యువకుణ్ణి ఆశించడంలో చాలా మూఢత్వం కనపరిచావంటాను. సరి, ఆ మాలోకం శుద్ధ రాక్షసప్పీనుగు గనక వాణ్ణి బలిమిని పట్టి గరటయ్యగారు వాణ్ణి ఉరితీయించడం రూఢి అంటాను.(అంటూ తొందరగా L F కి నిష్క్రమిస్తాడు.)

త — (R F నించివస్తూ) ఏమమ్మా! ఎక్కడికీ వెళ్తున్నారు? ఇప్పుడు మీరు మాట్లాడినాయన మీ ప్రియుడుగారి తండ్రే తెలుసా?

కస్తూ — నేను అల్లానే చివరికి అనుమానిస్తున్నాను. ఆయనెవరో తెలియక ఆయన కథే ఆయనకి చెప్పేశాను, తమాషా కోసం.

త — ఆయన కథేమిటీ! టోపీపడి సొమ్మివ్వడం అదీనా! ఇందాకా, నేను చెప్పింది.

కస్తూ — అవును. అదిచాలా బాగుంది. ఎవరి తోటేనా చెబితేగాని నాకు నోరు ఆగలేదు. అయితేం లేస్తూ! ఆయనే బాధపడ్డారు. నాసంగతి ఇంతకంటె పాడూకాదు, బాగూ పడదు, పోనిస్తూ.

త — మీరు ఇల్లా నోరు జారడంలో చాలాతొందర కనపరిచారు. అధమం మీ వ్యాపారాల్లో నేనా మీకు గుట్టుండద్దూ! అయ్యో!

కస్తూ — ఆఁ పోదూ. నేను కాకపోతే నా తాత మరోడు

చెబుతాడు ఆయనతో! కథ, అల్లాంటిది.

(L M నించి కదంబం 'తలుపులూ' అని కేక వేస్తాడు.)

త — (L M కి చూసి) అదుగో కదంబంగారు అంటే మా యజమాని తండ్రి. నన్ను పిలుస్తున్నారు. మీరు (R M చూపించి) ఇల్లా వెళ్లిపొండి. ఈ కథ మళ్ళీ చెప్పకండి, ఎక్కడా!

కిస్తా — (R M కి నిష్క్రమిస్తుంది.)

క — (L M నించి వచ్చి) ఏంరా, తలుపులూ! ఆ మాలోకం కుంకా, డ్రామిని నువ్వూ, మా కుర్రవాడగట్టా మీ ముగ్గురూ ఏకమై నాసొమ్ము లాగేస్తే, నేను నోరుమూసుగుని కూచుంటా ననుకున్నారా? వేషా లేస్తావురా నాదగ్గిరా!

త — అంతా మాలోకం చేశాడండి. ఆ దగావ్యాపారంలో నేనేమీ వేషం వెయ్యలేదండి.

క — ఆలోచించి చెబుతానుండరా, ద్రోహీ! చూద్దాంలే ఉండు. నీపని చెప్తాలే. ఒక్గపుణ్యానికి నాకంటో కారంచల్లి నన్ను గాడిదని చేస్తారా! సరే, సరే. వెళ్ళి తీసుకురా వేణుని! (అని తలుపుల్ని కొట్టడానికా అన్నట్టు కవ్విస్తాడు.)

త — (భయపడి) చిత్తం. చిత్తం (అని R M కి పరిగెడతాడు.)

గ — (L F నించివస్తూ) కదంబంగారూ! మీకోసమే చూస్తున్నాను. నేను మహాదురవస్థలో ఉన్నాను.

క — నేనూ గొప్పవిచారంలో ఉన్నాను.

గ — వాడు చచ్చిపోనూ, ఆ మాలోకం, నాదగ్గిర వెయ్యి పట్టుకుపోయాడు.

క — అయ్యో. ఆ చచ్చినాడే, నా దగ్గిర రెండువందలు లాగేశాడు.

గ — నాదగ్గిర డబ్బుకాజెయ్యడమే కాదు, ఇంకా ఎంజేశాడనుకున్నారు! నేను ఫలానా అని చెప్పడానికి వీల్లేనంత అమర్యాద నాకు చూపించాడు. అందుకుతగ్గ అనభం వాడికి ఉంది లెండి!

క — నన్ను మాయచేసినందుకు వాడికి శిక్ష వేయిస్తాను.

గ — నన్ను పెట్టిన బాధలకి వాణ్ణి ఉరితీయించి ఊరేగిస్తాను. వాడిమాట సరేగాని, కదంబంగారూ, చిక్కులు తండ తండాలుగా గాని రావంటారు.

క — ఇంకా ఏం జరిగిందీ?

గ — మా అమ్మాయీ వాళ్లూ ఓడమీద వస్తారేమో అనుకుంటున్నామా! వాళ్ళు బయల్దేరి చిరకాలం అయిపోయిందిట. ఆ ఓడ ఏమయిందో! ఆ పిల్ల మరి నాకు దక్కేదేమిటి!

క — అన్నట్టు, మీరు చెప్పినమాట ఒకటి జ్ఞాపకం వస్తోంది. మీ అమ్మాయి ఉంటూన్న ఊళ్ళో, మీరు పూర్వం మారుపేరుతో ఉండేవారు గావునుగా!

గ — అవును నిజమే.

క — అయితే, ఆ పేరాయనతాలూకు జనాని మనిచెప్పి

ఇక్కడ ఎవరేనా లోగడ దిగారేమో వాకబు చేద్దాం రండి, ఈపక్క రేవుకి వెడదాం.

గ — మనమూ మళ్ళీ ఓడరేవుకే ! పోనీ మీరు రెళ్ళిరండి.

క — మీఅమ్మాయి సంగతి కనుక్కోడానికి మీరు లేక పోతే ఎల్లా ?

గ — (చిరాకుపడి) నిజమే, నిజమే; నడవండి. (ఇద్దరూ L F నించి వెళ్ళిపోగా, మాలోకం R F నించి జాగర్తగా వస్తాడు. ధైర్యంగా పచారుచేసి, ఏదో సందేహంతోచి వెనక్కి వెళ్ళి, మళ్ళీవచ్చి, ఇల్లాగ్గా, కాస్సేపుకాలం గడుపుతూ)

మా — వ్యాపారాలు పెళ్ళిళ్ళు ! నిలబెట్టింది యువకుల్ని ! దగా చేసింది కర్కోటకుల లాంటి ముసిలాళ్ళని-వాళ్ళపిల్లల నిమిత్తమే ! నేను స్వలాభం కోరలేదు. సొమ్ము సొమ్ములోనే ఉంది. ఎట్నొచ్చీ గరటయ్యగారికి దేహశుద్ధి చేశాను. వీళ్ళు నన్ను ఏమేమి శిక్షలు చెయ్యాలనుకుంటున్నారో తెలుసుకుని, మళ్ళీ ఆలోచించి ఆ శిక్షలు దాటుకోవాలి ! వాళ్ళు తలుపుల్ని పట్టుకుని తమదగ్గిరే అట్టే పెట్టుకుంటే, నాకు సంగతి ఎల్లాబోధ పడుతుందా అని ఆలోచిస్తున్నాను. కానీ, నా సంకల్పం, పర సౌఖ్యం గురించి కదా ! నిరీక్షిస్తాను ! (అని కళ్లు మూసుకుని, చేతులు కట్టుకుని, M F దగ్గిర నుంచుంటాడు.)

త — (L F నించి పరిగెట్టుకునివస్తూ) ఏమోయ్, మాలోకం !

మా — ఏమిటి సంగతులు ?

త — రెండు! మొదటిది, వేణుగారి చిక్కు విడిపోయింది. రేవుదగ్గిర వాకబు చెయ్యగా, గరటయ్యగారి అమ్మాయి ఇక్కడికి వెనకే వచ్చేసినట్టు తెలిసింది. వేణుగారు పెళ్ళాడిన కర్పూరం అనే అమ్మాయేనట గరటయ్యగారి అమ్మాయి! ముసిలాళ్ళ సంకల్పాన్ని భగవంతుడు ఆమోదించి నట్లైంది. అక్కడికది బాగానే ఉంది.

మా — మరి, రెండోసంగతి!

త — ఏముంటుంది! నీకు తగ్గశిక్ష ఏమిటాఅని బెదిరించేస్తున్నారు, ముసిలాళ్ళు! అందులో ముఖ్యంగా గరటయ్యగారు!

మా — బెదిరింపుల్లో ఏముందోయ్! బెదిరింపులు మేఘాల్లాగా పైనించి పోయే బాపతు!

త — అయినా సరే నువ్వు జాగ్రత్తపడడం మంచిది. ఒక్కొక్కప్పుడు చివరికి తండ్రులూ కొడుకులూ ఏకమై నాఖర్లని జారవిడిచేస్తారు.

మా — ఫరవాలేదు. వాళ్ళకోపాలు తగ్గించెయ్యడం నాకు తెలుసులే...సరేగాని,వాళ్ళదగ్గిర్నించి నువ్వెల్లాగరాగలిగావూ?

త — వేణుగారిని తీసుకురమ్మని నన్ను పంపిస్తే ఇల్లావచ్చేశాను. ఈపాటికి ఆయనే కనపడిఉంటాడు, వాళ్ళకి.

మా — అయితే, నువ్వునాతో, రా! చిన్నపన్నాగం ఒకటి పన్ని వెళ్ళిపోదుగాని! (అని R Fకి తలుపుల్ని తీసుగుని వెళ్ళిపోతాడు. L F నించి గరటయ్యా, కదంబం, వేణూ వస్తారు.)

క — అబ్బాయి, వేణూ! ఈ పెళ్ళిగురించి......

వే — ఏమో నాన్నగారూ! మీ మాట నేను వినదల్చు కోలేదు.

క — కాని, ఈ వ్యాగని విషయం ఏమిటంటే......

వే — నేను ఎరుగున్న విషయాలు చాలులెండి.

క — నే చెప్పేదీ. గరటయ్యగారి కూతురే...

వే — గరటయ్యగారి కూతురు నాకు సుతరాంవద్దు.

గ — మాపిల్లనే......

వే — మీ ఉపన్యాసం అసలు అక్కర్లేదండి. క్షమించండి. నా ఆలోచన నాది.

క — నీ భార్య...

వే — నాభార్య నాకు ఏర్పడింది. మీ రెవ్వరూ బాధ పడకండి.

క — ఓరి వెర్రినాయినా! నువ్వు నీయిష్టప్రకారం చేసు కున్న పిల్లే గరటయ్యగారి కూతురని తేలిందిరా! నీమాటే నీది గాని, మామాట చొరనియ్యవేం!

వే — అదా! అయితే, సంతోషమే.

గ — మరి ఇంటికి పదండి, మాట్లాడుకుందాం. మా అమ్మాయిని ఎక్కడో దాచావుగావును తీసుకురావోయ్, వేణూ!

(R M నించి కస్తూరిని తీసుగుని తలుపులు వస్తాడు.)

త — (గరటయ్యతో) మీ బాచిగారు ఇప్పుడే వస్తాం అన్నారండి. ఇరుగోనండి మీ కోడలుగారు! మీ అబ్బాయి

గారు రావడం ఆలస్యం అయిపోతోందని ఆయనకోసం ఈవిడ వెదుతూంటే నే తీసుగొచ్చాను.

గ — (ఆశ్చర్యపడి) సరిసరి! ఈ అమ్మాయిని నాయింట్లో అడుగెట్టనియ్యనా! నాకు తెక్కాలుకొచ్చేకథ నాకుచెప్పింది, తమాషాట, సారస్యంట!

కస్తూ — (సవినయంగా కుడిపక్క నిలిచి నమస్కరించి) అయ్యా! క్షమించండి. మీరెవరో నాకు తెలిసి ఉంటే, నేను అవృత్తాంతం మీతో చెప్పిఉండను. తప్పు మన్నించండి.

గ — ఆడకూతురివి గనక క్షమించాలే. (తనలో) అయితే మాత్రం పరాయి సామాన్యప్పిల్లని నాకొడుక్కి ఒప్పుతానా!

బా — (R M నించి వగరుస్తూ వచ్చి గరటయ్యగారితో) నాన్నా! క్షమించాలి. నేప్రేమించిన పిల్ల గొప్పవంశంలోదే. కోయవాళ్లు ఆ అమ్మాయిని వెనక ఎత్తుగు పోయారట. అప్పటి బంగారంగాజు ఒకటి ఇచ్చారు. దీన్నిబట్టి తెలుసుగో వచ్చునేమో, ఇదుగో!

క — ఏది ఏదీ! (ఆప్యాయనంగాచూసి) ఈగాజునిబట్టి చూస్తే, ఈపిల్ల నాకూతురే! నాలుగేళ్ల వయస్సప్పుడు మాయమైంది.

గ — మీ కూతురా?

క — అవును. నా కుమార్తె. మొహం నిదానంగా చూస్తే, పోలిక జ్ఞాపకం వస్తోంది. (వాత్సల్యంతో కస్తూరిని చూసి) అమ్మా, రా!

గ — ఆహాహా! దైవకృప! ఏమి అద్భుతాలు! కాని, నా వెయ్యి......

(L F నించి "ఓం ఓం ఓం ఓం" అనే కేకలు వినిపిస్తాయి.)

ఇదేమిటి చెప్మా, చివరికీ! సవ్వారీలా ఉందే! చూసిరా తలుపులూ!

త — (L F కి పరిగెట్టి అప్పుడేవచ్చి) పాపం మాలోకమండి!

గ — పాపమేమిటి! వాణ్ణి ఉరి తీయిస్తా!

త — అవసరంలేదండి. అతడు ఓయింటి పక్కనించి వెడుతూంటే పైనించి ఓ పెద్దరాయి పడి తలకాయి రెండు చెక్కలైందిటండి. తీసుగుపోతూన్నారు. ఓ మాటు ఇల్లాతీసుగురానిస్తే, మీతో ఆఖరి వాక్యాలు చెప్పేస్తాడట.

[అని L F కి వెళ్లి తను ఒక చివర పట్టుగుని, రెండో చివర ఎవరో లోపలఉండి సాయంచెయ్యగా, ఓ కటుకులాంటిది రంగంమీదికి పెడతాడు. దానిమీద బుర్రకి కట్టుకట్టి, ఒళ్లు దెబ్బలు తగిలినట్టు కనిపిస్తూ, ఆఖరి ధోరణిలో ఉన్నట్టు నటిస్తూ మాలోకం పడుకుని ఉంటాడు.]

మా — అయ్యో, అయ్యో ... నేను చాలాచిక్కులో ఉన్నాను. మరణంతో పోరుతూన్నాను... (బాధనటిస్తూ) అబ్బ అబ్బ! (అని కొంత లేవడానికి యత్నించి) ఎవరెవర్ని నేను బాధించానో, వారి క్షమాపణ కోరుకుని మరీ వెడతాను... నేను పోయేలోపల అంతా క్షమించండి నన్ను...ముఖ్యంగా, కదంబంగారు, గరటయ్యగారు!...

క — మాలోకం! నిన్ను నేను క్షమించాను, ప్రశాంతంగా మరణించు.

మా — (గరటయ్యతో) అయ్యో, గరటయ్యగారూ! మీకు నేను మరీబాధకలిగించాను. మీరు సంచీలో ఉండగా, కర్ర తిరగేసి...

గ — ఇప్పు డదంతా ఎందుకులే!

క — ఏమండీ! మిమ్మల్ని గాని, కర్రదెబ్బ లేమన్నా కొట్టాడా ఏమిటి, సంచీలో దూరమని!

గ — ఆఁ వాడిపిండం! వాడికి సంధించిందండీ! సంధి మాటలు ఇల్లానే ఉంటాయి.

మా — నాకు ఈ చివర గడియల్లో పట్టుగున్న పరమ దుఃఖం ఏమిటంటే, ...మిమ్మల్ని కర్రతో...

గ — ఔరా, ఊరుకోమంటేను!

మా — ఏ కళనిఉన్నానో మిమ్మల్ని కర్రతో అదే బాదడం...

గ — ఉరుకుంటావా లేదా! నిన్ను పూర్తిగా క్షమించాను.

మా — చాలా సంతోషం. మీరు ఎంతో మంచివారు. మీరు హృదయపూర్వకంగా క్షమించినట్టేనా! నేను మిమ్మల్ని కర్రతో పిండి కింద...

గ — ఆ ఆ ఆ, నోరెత్తకు సర్వం క్షమించాను. నీకు శిక్ష దేవుడే చేశాడు.

మా — అయ్యో! మీ మాటలవల్ల ఎంత ఆరోగ్యం

వస్తోందనుకున్నారు! ఇప్పుడప్పుడే మరణించేటట్టు లేను.

గ — అల్లాఅయితే, నువ్వు మరణిస్తేనే నిన్ను క్షమిస్తాను.

మా — అదెల్లానండీ?

గ — ఏమో! నువ్వు బతికితే నిన్ను క్షమించను.

మా — అల్లాయితే, నాకు బాధ ఎక్కువైపోతోందం డోయ్! (అని పక్కమీద వాల్తాడు)

క — గరటయ్యగారూ! మనం పరతు ఏమీ లేకుండానే ఇతణ్ణి క్షమిద్దాం. ఆయుర్దాయం ఉంటే బతుకుతాడు, మనకేం! మనం అంతా అనుకోనంత సుఖంగా ఉన్నాంకదా.

గ — సరే అల్లా కానీయండి!

అయ్యా, అంతా భోజనాలకి పదండి. సంగతులూ, సౌఖ్యాలూ చెప్పుగుందాం.

మా — (పక్కమీద కొంచెంలేచి) మరి నామాటండి!

క— నువ్వూనూ! తలుపులూ! ఇతణ్ణి భోజనాల దగ్గిరికి సాయం పట్టించు.

మా — (లేచి, నుంచుని, కట్లుతీసేసి) నేనే వస్తాను నడవండీ!

[అనగా, అందరూ చప్పట్లు కొడుతూండగా, గరటయ్య నిర్ఘాంత పడి చూస్తూండగా, తలుపులు మాలోకాన్ని కరకంపనం చేస్తూండగా, తెర]

స మా ప్తం.

పెళ్లి కంట్రోలు

పాత్రలు

శానయ్య } వరసకి అన్నాదమ్ములు
హయగ్రీవం }

రాజ్యం } అక్కాచెల్లెళ్లు
అయస్కాంతం }

వలరాజు - రాజ్యానికి వరుడు

మాలోకం - వలరాజు నౌకరు

పెళ్లి కంట్రోలు

["మోలియర్" రచించిన వినోద నాటకాలలో ఒక దానికి ఇది అనుసరణ. ఇది 25 - 2 - 50 తేదీని, ఆర్ట్సు కాలేజీలో, పూర్వ విద్యార్థి సమావేశ సందర్భంలో మొదటిసారి ప్రదర్శించడానికి ఉద్దేశింపబడినది. ముఖ్యనటులు శ్రీ దుగ్గిరాల సత్యనారాయణ రావుగారు, శ్రీ పాలగుమ్మి వీరభద్రేశ్వరరావుగారున్నూ]

రంగం - 1

[రెండవ మూడవ తెరల మధ్య, చిన్నబల్లా మూడు కుర్చీలూ ఉండాలి. శానయ్య ఒకకుర్చీమీద కూర్చుంటాడు].

శా – [LM కేసి చూసి, ఈలవేసి చూసి, చిటికవేసి చూసి, చప్పట్లుకొట్టి చూసి, రాజ్యం పైకి రాకపోగా] ఏయ్! రాజ్యం!

రా – (పక్కనించిగట్టిగా) ఓయ్! ఎందుకూ! (అంటూ వచ్చి L- Mదగ్గర ఆగాలి).

శా – (నిస్పృహాగా) అబ్బ! అంతగట్టిగా అరుస్తావే? ఓయ్ఓయ్ అంటూనూ! పిలిచినప్పుడు ఎల్లా పలకమన్నానూ! (నసుగుతూ తలతిప్పుతూ) 'ఓయ్' అనాలి, తెలిసిందా? ముసుగు కప్పుగుని రావాలి. వచ్చి తలవంచుగుని నిలబడాలి. తెలిసిందా?

రా – (గట్టిగా) ఆ.

శా – అరె. అదీ తప్పే! (కళ్లుమిటకరిస్తూ తలతిప్పుతూ) 'ఆ' అనాలి. 'ఇల్లారా' అంటాను. ఎల్లావస్తావో చూపించు.

రా – (గబగబా వస్తుంది).

శా – ఛీ ఛీ! అది తప్పు. (తకుుతూ తారుతూ నడిచి చూపించి) ఇల్లా రావాలి. తొందరగా రమ్మంటే ఇల్లా మెడ ముందుకి రుఘాడిస్తూ (నడిచిచూపించి) రావాలి. ఒక్కొక్కప్పుడు నాకు చికాకువేసుగొచ్చి – "ఒకసారి చెప్పనీ లక్షసార్లు చెప్పనీ

ఎక్కడా ఇంగితజ్ఞానంలేని పశువులాగనే ఉన్నావు'' – అంటూ గబగబా నేను కేకలు వెయ్యొచ్చు. అప్పుడు నువ్వు మందంగా 'నే ఎంచేశానూ! అంతకోపానికీ!' అనాలిగాని మళ్లీ నువ్వుకూడా అదేవేగంతో నాలిక ఝాడించావా, నిన్ను నేను శిక్షించవలి సొస్తుంది. ఏదీ అను. (అంటుంది). ఒప్పుగున్నాం. తల ఇంకా కొంచెం ఊపాలి. నిన్నుగురించి ఇన్నిపాట్లు ఎందుకు పడుతున్నానో తెలుసా?

రా – తెలియదు.

శా – నిన్ను మీనాన్న నాకప్పగించి చచ్చిపోయాడు. నీకు తగ్గ శిక్షణ ఇప్పించి సంరక్షణ చెయ్యమన్నాడు. నీకు మంచి సంబంధం చెయ్యమన్నాడు. నాకువీలుగాఉండి, నాకుష్టమైతే, నిన్ను చేపట్టేదికూడా నేనే అయితే మరీమంచి దన్నాడు.

రా – చిత్తం. మరి మా అయస్కాంతం-అక్కయ్యమాట!

శా – మీ అక్క అయస్కాంతాన్ని మా అన్నయ్య – వేలువిడిచిన అన్నయ్య – హయగ్రీవానికి మీనాన్నే అప్పగించాడు. వాళ్లగోల నీకెందుకూ! నువు నాకు ఇక ఒకవారంలో భార్య కాబోతున్నావు గనక, నే గీసిన గిరి దాట కూడదు, నే పెట్టిన ఆజ్ఞ మీరకూడదు.

రా – చిత్తం. విధేయురాల్ని.

శా – నా చిరిగిపోయిన పంచెలూ చొక్కాలూ కుట్టుగుంటూ, హాయిగా, ఆదర్శగృహలక్ష్మిలాగ ఇంట్లో కూర్చో.

ఎక్కడికేనా వెళ్లవలిసొస్తే నేకూడాఉండి నిన్ను తీసుగెడతాను. తుంటర్లు జాస్తీగా ఉన్నారు. నీకు కాపలా అవసరం. నువ్వు లోపలికెళ్లు. (RM చూపించి) ఇల్లావెళ్ళి ఇప్పుడే వస్తాను. ఎవళ్లో తిరుగుతున్నట్టున్నారు. (RM కి వెడతాడు).

రా — (LM కేసి తిరిగి కర్మం అనుకుంటూ నిష్క్రమించ బోతూంటే LF నించి అయస్కాంతం వస్తుంది.)

అ — రాజ్యం!

రా — (వచ్చి) రా, అక్కా! కూచో.

అ — (కుర్చీమీద కూచుని) ఏమమ్మా ఎల్లా ఉన్నావు? నీ శనిగ్రహం ఏడీ? నిన్ను ఇంటోపెట్టి తాళంవెయ్యకుండా వెళ్లాడేం ఈవేళ?

రా — ఇప్పుడే (RM కేసి చూపించి) ఇల్లావెళ్ళాడు. ఇక్కడ ఎవళ్లో తుంటగ్లున్నారుట, వాళ్ళని శిక్షించడానికట! ఇప్పుడే వచ్చిపడతాడుగా, అందుకని తాళంవెయ్యలేదు!

అ — నాతో షికారు రా, ఎన్నాళ్లని మగ్గిపోతావు కొంపలో! హెచ్చుతగ్గువస్తే నే కాసుగుంటాను.

రా — బాబో, రాను. నువ్వెరగవ్. ఆయన యముడు.

అ — నిన్నుచూస్తే జాలేస్తుంది, రాజ్యం. నాయజమాని ఇతనికంటె చాలాపెద్దవాడైనా ఇతనికిమల్లే పశువుమాత్రంకాడు.

రా — అది నీ అదృష్టం. నా రాత ఇల్లాఉంది.

శా — (RM నించి వస్తూ) ఇదుగో, అయస్కాంతం! క్షేమమా! (రాజ్యంతో) పరాయివాళ్లు రాగానే లోపలికి

పోవాలని చాలాసార్లు బోధించానే!

రా — మా అక్కయ్యేగా!

శా — అయినానరే, నాకు భయంలేదు. 'పర' అంటే తనుకాక ఎవరేనా అన్నమాట. ఆ మాటకొస్తే నేనుకూడా నీకు 'పర'. వెళ్లు. (అని చేత్తో LM కేసి వెళ్ళమన్నట్టు శాసిస్తాడు)

అ — మరిదిగారు అంత పట్టుబట్టడం ధర్మంకాదు. నేనూ చెల్లెలూ కాస్సేపు యోగక్షేమం చెప్పుగోడానికి మీరు ఒప్పుగోవాలి. ఓ కడుపుని పుట్టినవాళ్ళంగదా!

శా — సరే. నా ఎదటే కూచుని పైకి మాట్లాడుతూ క్షణంలో పూర్తిచెయ్యండి, మాటలు.

(LF నించి వచ్చే హయగ్రీవాన్ని చూసి)

రావయ్యా, అన్నయ్యా! నాజూకుతనం నలిగిపోకుండా జాగ్రత్తగా, రా!

హ — (వచ్చి, L పక్కకుర్చీలో కూచుంటూ) శానయ్యా, నువ్వు లోకవిరుద్ధంగా వేషంవేసుగోడం మానవుకదా! లోకాన్ని ధిక్కరించి జ్ఞానికావడంకంటె, లోకాన్ని అనుసరించి మూర్ఖుడనిపించుగోడం మంచిదని నేను అంటాను. ఆ టోపీ ఏమిటి, తమ్ముడూ?

శా — (తేలిగ్గా) ఆఁ. గొడుగు అక్కర్లేకుండానూ!

హ — ఆ గుండీలకోటు!

శా — వెచ్చగాఉంటుంది, తిండియొక్క అరుగుదల హెచ్చు చేస్తుంది.

హా — ఆ కిర్రుచెప్పులు ?

శా — వంశంలో అనుశ్రుతంగా వస్తున్నాయి. రాత్రెళ్లు తేల్సి, జెట్టినీ బెదరగొడతాయి. నావేషం నాయిష్టం, అందు కని, ఓ హాయగ్రీవం అన్నయ్యా! నా వేషం నీ కిష్టంగా లేక పోతే నీ కళ్లు మూసేసుగో, వీలునుబట్టి పొడిచేసుగో చాకిస్తాను.

హా — అదికాదోయ్, తమ్ముడూ!

శా — అదేనోయ్, అన్నయ్యా!...సరేకాని, మీ రిద్దరూ వచ్చిపడ్డారు జోడుగుళ్ల బారులాగ, ఏమిటి కథ ?

అ — గాలిషికారు వెళుతున్నాం, రాజ్యాన్ని కూడా మాతో పంపండి.

హా — పంపించు, తమ్ముడూ, పంపించు. దేవుడిచ్చిన మంచి గాలిలో వాళ్ళని ఆనందించనీ !

శా — మంచి గాలా? ప్రతీ ఇంట్లోనూ లక్షగాలి ఉంటుంది. చూసిచూసి వాసుకోడం నేర్చుకోలేదు గాని నీబోటిగాడు ! నీకు దణ్ణంగాని, హాయగ్రీవం, నేను పంపను.

హా — కాని, యవ్వనంలో...

శా — యవ్వనంలో బుద్ధి ఉండదు, కొందరుకొందరికి ముసలి తనంలో బుద్ధిఉండదు.

హా — నా అయనాంతంతో ఉండడం రాజ్యానికి హాని అనా, నీ ఊహ ?

శా — ఎంతమాత్రం కాదు, నాతో ఉండడం ఎక్కువ క్షేమం అని.

హ — కాని...

శా — కానేమిటి? ఈ పిల్ల బాధ్యత నాది. వీళ్లనాన్న మాట ప్రకారం, రాజ్యానికి సంరక్షకుణ్ణీ, (సిగ్గుతో) కాగలభర్తనీ, నేను. ఆ అయస్కాంతం సంరక్షకుడివి నువ్వు. ఎవడినిశ్చితం వాడిది. నీక్షోభ నువు పడుదూ, నాగోల నీకెందుకూ!

హ — కాని, నాకేమని అనిపిస్తుందంటే...

శా — నా కేమని అనిపిస్తుందంటే, పబ్లిగ్గా చెబుతాను. నా దృష్టే సమంజసం అనీ, నా శిక్షణే సిసలనీనూ! నా పద్ధతి నిదానం, నీధోరణి చలాకీ! ఈవిడ విడిగా ఉండాలంటాను నేను, ఆవిడచుట్టూ చెలికత్తెలుండాలంటావు నువ్వు! ఈవిడకి కుదురు అలవాటు చేస్తున్నాను నేను, ఆవిడకి తిరగడం మప్పాలంటావు నువ్వు! ఈవిడ పరుల్ని చూడకూడదంటాను నేను, ఆవిడ వెనకాల జనం పరిగెట్టవచ్చు నంటావు నువ్వు! జాగర్త, మానవ శరీరం దుర్బలం, తుంటర్లు ఉండగల్రు అంటాను నేను, ఫరవాలేదయ్యా అంటావు నువ్వు!

రా — అయ్యా, నేనెప్పుడైనా, మీ ...

శా — నోరు, ముయ్. మేము, అనగా నేను, పక్కనిలేకుండా, షికారు వెడతావేం?

అ — ఏమండీ, శానయ్యగారూ...

శా — ఏమమ్మోయి, నాచేత మాటలు దండగ పెట్టించకు, నీ తెలివికి నేను చాలను.

అ — నా చెల్లెలు నాతో ఉండడం మీకు కిట్టదా?

శా — మనస్సులోమాట చెప్పేస్తున్నాను, నీ మూలాన్ని ఈ పిల్లగూడా ధ్వంసం అవుతుంది. నువ్వు ఇక్కడికి వస్తూండడం నాకు చాలా కష్టంగా ఉంటుంది. ఇంతటినించి నువ్వు ఇక్కడికి రావడం మానేస్తే, నీకు ఋణపడి ఉంటాను.

అ — సరి, నామనస్సులోమాట చెప్పేస్తున్నాను. నాచెల్లెలు తెలివితక్కువదికాని, నేనైతే నీశాపలా వ్యర్థంచేసి, నీ అనుమానం ఖాయపరుస్తాను. నిరంతరం కాపలాపెట్టవలసిన అవసరం కలది గౌరవమేనా? ఇంకోరి గౌరవంగురించి నీకు బాధఎందుకు? దొంగాడు వేలుకోరుకుతాడు జాగర్త — అనడం ఇటువంటిదే.

శా — అన్నా! నువ్వెంత బలేమాస్టరువి? విన్నావా నీ శిక్షణయొక్క ఫలితం? విని ఇంకా మాట్టాడక ఊరుకుంటావేం, నాలిక దిమ్మిసకొట్టినట్టు?

హ — విన్నా విన్నా. అయస్కాంతంమాటల్లో సత్యం లేక పోలేదు. అనుమానాలూ, తాళాలూ, గడియలూ, సుగుణాన్ని పెంచవు. నిర్బంధంచొప్పున సుగుణంగాఉండే వ్యక్తియొక్కశీలం అధమం. అంతఃకరణని ఏలడానికి అనురాగంతప్ప ఇతరశాసనం వ్యర్థం. స్వాతంత్ర్యం ప్రతీజీవికీ హక్కు.

శా — ఈమాటల్లో బుద్ధి చిన్నమెత్తైనా లేదు.

హ — చిన్నవాళ్ళ చిన్నతప్పులు చప్పరించెయ్యాలి. వాళ్లే వేషాదికానికి ఒప్పుగోవాలి. ప్రపంచపాఠశాలలో పడితే వాళ్లే నేర్చుగుని తీరతారు, గ్రహిస్తారు. అయస్కాంతం నన్నే పెళ్లాడా లని వీళ్ళనాన్న శాసించాడు. కాని, నేను అట్లాఅనను. ఆమె

ఇష్టం, ఆమెహృదయం వేరొకడిమీద ఉంటే, ఆమెను అతనికే వివాహం చేస్తాను.

శా — ఆహాహా! మాఅన్నయ్యో మాఅన్నయ్యో! ఏమి మాటలతీపి! పంచదారా తేనే రంగరించి పారేస్తున్నావే, ద్రాక్షరసంలో!

హా — ఇంతెందుకూ! తండ్రులు త్వరగా చచ్చిపోవాలని పిల్లలు కోరుకునేటట్టు ఉండే నియమాలు తండ్రులు పాటించ కూడదు.

శా — సరేనయ్యా! పెళ్లివరకూ కొంత స్వాతంత్ర్యంఇస్తే, ఆ తరవాత పిల్లలు వెనకటి అలవాట్లు మార్చుకోకపోతే?

హా — ఎందుకు మార్చుగోడం?

శా — ఎందుకా?

హా — అవును.

శా — నువ్వొక్కడివో చవటలా ఉన్నావే. నాకు తెలియదు.

హా — పేరు పాడైపోతుందా?

శా — అయితే నువ్వనేమాట, పెళ్లితరవాతకూడా స్వాతంత్ర్యం ఇస్తానంటావు!

హా — ఎందుకు ఇవ్వనూ!

శా — షోకేళ్లాగా వేషంవేసుగోనిస్తావు!

హా — తప్పకుండా!

శా — వెఱ్ఱిమృగంలాగ ప్రతీ పార్టీకీ తయారుకానిస్తావ్?

హా — ఓ, రూఢిగా!

శా — ఈవిడకోసం జనాన్ని రానిస్తావ్ ?

హా — రానివ్వకేం ?

శా — వాళ్లు బహుమతీలూ అవీ తెస్తూంటే !

హా — ఓ!

శా — నీపెళ్లాం వాళ్ళమధురగీతాలు వింటుంది!

హా — సమ్మకంగా.

శా — నువ్వు ఆవైభవం కళ్ళప్పగించి చూస్తూంటావు

హా — నిశ్చయంగా.

శా — చి ఛీ. అవతిలకిపో. ముసలిచవటా! చవటాధమా, దద్దమ్మాగ్రణీ! (రాజ్యంతో) నువ్వీపాటి లోపలికెళ్ళు. ఇల్లాంటి అపవిత్రపుబోధ నువ్వు వినకూడదు.

హా — నేనువిశ్వాసం ఉంచి బతికాను. అల్లానే బతుకుతాను. నువ్వు నామాట విని నీ పద్ధతి కొంచెం మార్చుకో. అయస్కాంతం, రా, పోదాం!

(వాళ్లు LF నించి నిష్క్రమిస్తూండగా)

శా — హా! ఏమి దాంపత్యం; ఆ స్వాతంత్ర్యం, ఆ ఆనుకూల్యం, ఆ ఆశలూ, ఆ కోరికలూ—వీళ్ళ ఎదంలాఉన్నాయి. ముసిలివరుగు ఆయనా, వన్నెల విసినికర్ర ఆ అయస్కాంతం! ఆహా! వీళ్ళవల్ల నాకుముప్పే! మారాజ్యాన్ని ఏ పల్లెటూరేనా పంపించెయ్యాలి.

[RF నించి వలరాజూ, మాలోకం వస్తారు. శానయ్య LF కేసి చూస్తూనే ఉంటాడు]

వ — ఒరేయ్, మాలోకం! అడుగోరోయ్, ఆ పిశాచం! వీడే నా ప్రేమనిధికి సంరక్షకుడు!

శా — ఈ కాలంలో మర్యాదలూ రీతులూ కూడా బొత్తిగా పుచ్చిపోయి కుళ్లిపోయినాయి.

వ — వీణ్ణికొంచెం హెచ్చరించి వీడి పరిచయం చేసుకోవాలని నా మతం.

శా — పూర్వం యువకులు ఎంతనిదానంగా ఎంతమంచిగా ఉండేవారు! ఇప్పుడు ప్రతీవాడికీ పైత్యం, ఎవడిఆజ్ఞకీ లోబడడం అంటూ లేదు!

వ — మనం దణ్ణంపెట్టినా చూడనట్టు నటిస్తున్నాడు, దిక్కుమాలాడు!

మా — ఈ కన్ను కనపడదేమో, అల్లా వెడదాం, రండి!

శా — ఇక్కణ్ణించి పోవాలి. పట్నవాసం అంటే మాచెడ్డ కోపం వస్తోంది.

వ — ఎల్లాగైనా, వీడి ఇంట్లోకి వెళ్ళాలి.

శా — (కళ్లుమూసుగుని, ఆగి) ఎవో మాటలులా వినిపిస్తే ఆగాను...పల్లెల్లో, దైవకృపవల్ల, ఇటువంటి షోకేళాలు ఉండరు.

మా — (వలరాజుతో) నడవండి!

శా — పల్లెటూళ్ళల్లోనూ వినోదాలుంటాయి, కాని మాంచి హద్దుల్లో ఉంటాయి... నన్నెవడేనా పిలుస్తున్నాడా?

మా — దగ్గిర కెళ్ళండి!

శా — అక్కడికి తుంటర్లు రారు...సిగ్గొయ్యా! మరోడూ!

వ — స్వామీ! మీకు అడ్డొచ్చి మిమ్మల్ని హెచ్చరించి నందుకు మీరు ఏమీ అనుకోరుగద!

శా — ఒప్పుగున్నాం.

వ — క్షమించండి. మిమ్మల్ని ఎరుగుండడం అనేది ఉందే, అది మాకు చాలా గౌరవం, గొప్పసంతోషం, పెద్ద విశేషం. నన్ను మీకు పరిచయపరుచుగోవాలని నేను తహ తహ లాడిపోతున్నాను.

శా — అట్లానే కానీ, భయపడకు, భయపడకు.

వ — మీ విధేయుణ్ణని నలుగురి ఎదటా చెప్పేసెయ్యడానికి వచ్చాను.

శా — సరే. నిన్ను నమ్ముతున్నాం.

వ — నేను మీ ఇరుగు పొరుగునే కాపరం ఉండగలిగి నందుకు, నా పూర్వపుణ్యాన్ని నేనే మెచ్చుగుంటున్నాను.

శా — (మెచ్చుగుంటూ) బాగా అన్నావు!

వ — ఊళ్ళో పెద్ద సభట, విన్నారా?

శా — నేను వినను.

వ — ఔర, మీరు ఎంత కుతూహలం లేనివారండీ! కాలం ఎల్లా పుచ్చుతారు?

శా — స్వంతపని మీద, పుచ్చుతాను.

వ — సరిలెండి. సాయంత్రాలు ఎంజేస్తూంటారూ?

శా — నా యిష్టం ఏమిటో నన్ను కనుక్కుని తత్ప్రకారం చేస్తాను.

వ — సమాధానం ఎంత తక్కువ చెప్పారండీ! మీకు ఏమీ పనిలేకపోతే ఆనక వస్తాను. సెలవా?

శా — చిత్తం చిత్తం. దయచెయ్యండి.

[శానయ్య L M కేసి నడుస్తూండగా, రెండవ తెర పడాలి.]

వ — (చేతులుకట్టుగుని పచారు చేస్తూ) ఒరేయి, మాలోకం! ఈ జంతువుగురించి నీ అభిప్రాయం ఏమిటి?

మా — వీడికి అనుమానమండీ! ముక్క ముక్క చెప్పాడు సమాధానాలు!

వ — నాకు వీడిమీద వొళ్ళు మండుతోంది!

మా — ఎందుకండీ?

వ — ఎందుకా! నే ప్రేమించిన కన్య ఈ గొడ్డుయొక్క స్వాధీనంలో ఉండి పోవడం తల్చుగుంటే, పిచ్చెత్తి. వీడు శిఖండి, రాక్షసి. ఆ పిల్లని ఖైదులో ఉంచేశాడు భడవ!

మా — అబ్బో నాకు తెలుసునండీ బాబూ ఇల్లాంటివి!

వ — మరి చెప్పావు కావేం?

మా — ముందు యజమానిగారు సంగతి తెస్తేకదండీ, నాఖరువాడు చెప్పడం! ఆ పిల్ల సంరక్షణ ఈరీతిగా ఉన్నప్పుడు విజయం మందేనండీ!

వ — ఏం విజయమోకాని, మూడునాలుగు నెల్లనించి ప్రయత్నించి చూస్తూంటే, ఒక్కమాటేనా ఆ పిల్లని నేను కలుసుగోకుండా కట్టుదిట్టంచేశాడు. వీళ్ళకి నౌఖర్లూ దాసీలూ ఎవ్వరూ లేరుగుడాను!

మా — మీ ప్రేమ ఆ పిల్లకి తెలియ దన్నమాట.

వ — ఏమో మరి, చెప్పలేను. ఆపిల్ల ఎక్కడికెళ్ళినా వీడు సత్తరకాయిలా ఉంటాడుగా! నేనూ వీలైనంత వెంటాడించి, చూశాను. చూసుగోడాలు మాత్రం జరిగాయి! కంటిభాష నమ్మొచ్చా?

మా — కంఠంభాషకూడా ఉంటేనే నయం అండి.

వ — అయితే మరి ఏమిటి దారి?

మా — దారేనా అండి? దారేనా? నాకు తోచగానే, నే చెప్పేస్తాను. ఆలోచిద్దాం రండి. ప్రస్తుతం, ఇదీ దారి.

(ఇద్దరూ R F కి నిష్క్రమిస్తారు.)

రంగం - 2

శా — (ఎడట - L F నించి కొంచెం కోపంగా వస్తూ) తుంటర్లు! వెనకాలే పడడంట, రాజ్యంఎంత నొచ్చుగుంది? వాడి పేరు (కాగితంముక్క తీసి) వలరాజు, వలరాజు. వల్చగా, ఎర్రగా ఉంటాడట, ఆ కుంకని చూనేఉంటాను. ఇల్లూ ఈ సందులోనేట. పోల్చలేకపోతానా, చెవులు నలపలేకపోతానా! మొహంమీద అనేస్తాను నాలుగూ! (కి నడిచి)

ఇదే ఇల్లు. ఏయ్, ఎవడోయ్! ఇంకా జంకుతానేమిటీ! ఒరేయి, ఎవఁడా ఈయింటో! ఈ రహస్యం నాకు తెలిసింతరవాత, పూర్వం దణ్ణాలు వాడు నాకు ఎందుకు పెట్టాడో ఇప్పుడు బోధపడింది

ఎందుకు ఆలస్యం ... (వలరాజు తనకేసి వస్తూండగా)

— ఎవడోయి, ఎద్దుమొద్దు స్వరూపం!

వ — క్షమించాలి, మహాశయా!

శా — ఓ. నీకోసమే.

వ — నాకోసమాండి?

శా — ఆ, కేవలంగా నీకోసమే. నీపేరు వలరాజు కాదూ?

వ — అవునండి.

శా — నీతో మాట్లాడాలి, నువ్వు సెలవిస్తే.

వ — తమర్ని సేవించడంకంటె నాకు సౌఖ్యం ఏముంటుంది?

శా — కాదులే. నీకు కొంత మేలుచెయ్యాలనే ఊహతో నీ యింటికి రా సాహసించాను.

వ — నా యింటికాండి?

శా — నీ యింటికే? ఏం అల్లా ఆశ్చర్యపడతావేం?

వ — నా ఆశ్చర్యానికి తగ్గకారణం ఉందిలెండి. కాని, మీరు రావడం నా కెంతగౌరవం?

శా — సరిసరి. గౌరవాలు దూరంగా పెట్టు ప్రస్తుతం.

వ — లోపలికి దయచెయ్యండి.

శా — అవసరం కనిపించదు.

వ — బతిమాలుకుంటున్నాను, రండి.

శా — మేం ఇక ముందుకి అడుగుపెట్టం.

వ — మీరు చెప్పేది, ఇక్కడే చెబితే తిన్నగా వినిపించదేమో!

శా — మాకు మరి కదిలే సంకల్పంలేదు.

వ — పోనీ, తమమాటే నెగ్గనీండి. ఒరేయి, మాలోకం, వీరికోరికప్రకారం, ఇక్కడికే తే కుర్చీ.

శా — నేను నుంచునే మాట్లాడతాను.

వ — అయ్యో! తమరు...

శా — అయ్యోలేదు గియ్యోలేదు. వింటావా లేదా?

వ — నిస్సందేహంగా, సంతోషంతో.

శా — విను. ఈప్రాంతాన్ని ఉన్న రాజ్యం అనే ఒక అందమైన పిల్లయొక్క సంరక్షకుణ్ణి నే నని నీకు తెలుసా?

వ — చిత్తం. తెలుసు.

శా — సరే. నీకు తెలుసునుగనక ఆసంగతి నీకు చెప్పను. సరి ఆమె నాకు లక్షణంగా భార్యకాబోతోందనికూడా నీకు తెలుసా?

వ — అల్లానండీ! నాకు తెలియదు.

శా — అందుకని ఆసంగతి నీతో చెబుతున్నాను. ఇక ఆవిణ్ణి గురించి యత్నాలు నువ్వు మానుకోడం నీకు మంచిదేమో చూసుకు.

వ — నా యత్నాలాండీ?

శా — (కొంచెం తీవ్రంగా) అవును, నీ యత్నాలే, నాటకం ఆడకు నా దగ్గిర.

వ — అయ్యో కర్మమా! నేను అవిణ్ణి ప్రేమించినట్టు మీతో ఎవరండీ చెబుతా!

శా — నమ్మతగ్గవారే.

వ — అనగా ?

శా — అనగానా, కేవలం ఆ అమ్మాయే.

వ — (పరమాశ్చర్యంతో) ఆ అమ్మాయే !

శా — అవును. ఆ అమ్మాయే! ఇంకా ఎన్నిసార్లు చెప్పమన్నావ్ ? చిన్నప్పణ్ణించి ఎరుగున్న వాణ్ణే తనహృదయం హారించినవాణ్ణే గనక నాతో చెప్పేసిం దీ రహస్యం. నువ్వు నిత్యమూ వెనకాలపడి నేత్రావధానంట, నేత్రబాణాలతో ఆనుకవిత్వంట! ఆమాత్రం ఆ అమ్మాయి గ్రహించు కోకలిగిందిట. నువ్విప్పుడు దాచి లాభం ఏమిటి? అందుకని, ఆమెహృదయం నాకోసం కేటాయించేసింది గనక, ఇకనువ్వు అనవసరశ్రమ పడకు.

వ — (ముక్కుమీాద వేలుతో) ఆవిడంతట ఆవిడే మిమ్మల్ని ఇక్కడికి పంపిందా ?

శా — అవును. నీ మనస్సులోని తుంటరిఆవేదన ఆవిడ గుర్తించి, తనమతం నీకు వెంటనే తెలియపర్చడానికి సంకల్పించుకుందిట గాని, తనబాధవల్ల ఆలస్యంచేసింది. మాట చెప్పేవాళ్లు లేక, నేనే వచ్చేశాను, తెగేసి నీతో చెప్పేశాను. ఇక బుద్ధికలిగి ఉండు. మరోవ్యాపారం చూసుకో!

— మాడాడు పీనుగు! నోరడిపోయింది! ఈ సంగతిరాజ్యంతో చెప్పేస్తాను. (అని తీవిగా LF కి నిష్క్రమిస్తాడు)

వ — ఒరేయి! మాలోకం!

మా — అయ్యా !

వ — విన్నావా వాడిమాటలు !

మా — విన్నానండి, మనకేమీ భయంలేదండీ. ఏదో ఉం దండి కనుక మీకు! మీతో తెగుతెంపులు చేసుకోదల్చిన మనిషి మీకు కబురు ఎందుకు పంపిస్తుందండీ!

వ — అయితే, ఉందంటావ్, ఏదో గ్రంథం!

మా — గ్రంథం ఏమిటండీ, మీరు నాతోనే చెప్పలేదు. మీరు వెనకాలే వెళ్ళారట. కనుసంజ్ఞలు కొట్టారట. ఆవిడ అవన్నీ గమనించారట. ఆవిడకి బాధట. కబురు తేవడానికి మనుష్యులు లేట అయినన్నే పంపిందిట! వ్యవహారంలోకి దింపిందిట!

వ — అయితే ఆశ ఉందంటావ్?

మా — నవ్వడితే విజయం మందేనండీ!

వ — సరే నా. (R కి ఇద్దరూ నిష్క్రమిస్తూండగా C2 పోవాలి.)

శా — (LM నించి వచ్చి) ఏయ్!

రా — (మెల్లిగావచ్చి, నిలుగుతూ) ఓయ్!

శా — వెళ్ళొచ్చాను.

రా — ఏమి జరిగింది?

శా — నీమాటలు చెప్పేశాను. వాటితో వలరాజుగుండె చీలిపోయింది. వాడు అడ్డంగామాడాడు. ఏమీ ఎరగను ఎరగ నంటూ వాడు నసగడం మొదలుపెట్టేసరికి, నేను స్వయంగా తన్ని గిట్టిగా ఝూడించడానికి వచ్చాననాన్ను. దాంతోవాడికి మాటపోయి, పెట్టికొట్టేశాడు. మరి ఈ వీధికి రాడు, నాది పూచీ.

రా — ఏమో! మీరు అల్లా అనుకుంటున్నారుగాని, అతడు

మన్ని ఇంకా బాధించకుండా వదలడని నాకు భయం వేస్తూంది.

శా — ఇటువంటి సందేహం నీ కెల్లాపట్టిందీ?

రా — ఏమనిచెప్పనూ! మీరూ అల్లా వెళ్ళారు, నేనూ గాలి కోసం వీధికిటికీదగ్గిరికి వెళ్ళాను. ఎవడో, అతడిమనిషి గావును, వచ్చి నన్ను హెచ్చరించి, రివ్వున ఈ ప్రేమజాబు లోపలికి విసిరి, తుర్రుమన్నాడు. ఛీ ఛీ ఇది పట్టుగుపో అని నేను కేకలు వేసే సరికి అప్పిడే వీధిచివరికి వెళ్ళాడు. నాకు మనస్సు మనస్సులో లేదు.

శా — (నిర్ఘాంతపోయి) ఆరి తుంటరి వెధవల్లాలా!

రా — ఇది వాళ్ళ మొహాన్ని గిరవాటుడితేగాని, మనగౌరవం దక్కదు. ఎల్లా?

శా — ఎల్లాగేమిటి? మనస్సుయొక్క నైర్మల్యం నా కిప్పుడు బోధపడింది. నేనేవెళ్ళి వాడి మొహాన్ని కొట్టివస్తాను.

రా — ఇదిగో!

శా — (చింపబోతూ) పోనీ, ఇందులో ఏముందో చూద్దాం!

రా — చింపకండి, చింపకండి.

శా — ఏం?

రా — ఇది నేనేచింపి చూశాను గావునని అతడనుకోడూ! మర్యాదస్థులైతే తమపేరటవచ్చిన ప్రేమజాబులు చింపి చూస్తారా? అట్లాచూడడంకూడా ఏదో ఒక దుష్టకుతూహలం వీళ్లకి ఉన్నట్టు దాఖలాకదా! అది ఈపళంగానే తిరగ్గొడితే, మనం దీన్ని ఎంతఏహ్యంగా చూశామో అతడికి తెలిసొస్తుంది.

శా — నీవు చెప్పింది సహేతుకంగా ఉంది. నీ సుగుణం నన్ను మంత్రిస్తోంది. నా బోధన ఫలించింది.

రా — అయినాసరే, మీరు ఉత్తరం చూడాలంటే చూడండి, మీ చేతులోనే ఉంది.

శా — ఛీ ఛీ దిక్కుమాలిన ఉత్తరం, నే చూడను. నీమాట నచ్చింది. నవ్వుండు, ఇది వాడిమీద పారేసి చక్కావస్తాను. (L M నుంచి వెళతాడు. C కు వెయ్యాలి).

శా — (వెంటనే L F నించి వస్తూ R F కేసి నడిచేసరికి అక్కడికి మాంగోకం రాగా) నీ పేరేమిటి?

మా — మాంగోకం అండి.

శా — నీ యజమాని వలరాజేనా?

మా — చిత్తం.

శా — వాడు నారాజ్యంగురించి నిరాశ చేసుకున్నాడా లేదా?

మా — ఆశయూంత్తూ వొదులుకున్నారండి. మనస్సు వారి మీదే ఉండేదిట గాని, మీ మూలాన్ని మళ్ళించుకున్నారండి. ఇప్పుడేమండి?

శా — ఏంలేదూ. వాడు శ్రమపడి మాయింట్లో ఓ ప్రేమ జాబు పడెయ్యించాడులే! అల్లాంటి పిచ్చిపిచ్చి వేషాలు మరి వెయ్యవద్దను. ఈ ఉత్తరంమీద రాజ్యం ఉమ్మేసిందని చెప్పు. ఇది చింపనేనా చింపలేదు. ఇల్లాఉంది మీ యజమాని రాత. వాడి భవిష్యం ఎల్లా ఉంటుందో చూసుగోమను. (అని L F కి వెడతాడు.)

మా — అయ్యో!

వ — (R F నించి వచ్చి) ఏమిట్రా ఆ శ్రైతు ఇన్నాడు?

మా — మీరు ప్రేమజాబు రాజ్యంగారికి రాశారట. ఆవిడికి కోపంవచ్చి, చింపకుండా ఈయనచేత పంపించేసింగిట! చింపి చూడండి, నావాదన శ్రైటవునో కాదో!

వ — (ఉత్తరం చింపిచూస్తూ) "ఆరురోజులలోపల నన్ను పెళ్ళిచేసుకుంటానని ఇతడు నాతో చెప్పడంవల్ల నాకు దారుణ భయంవేసి, ఇతనితో పెళ్ళి ఎట్లా నేనా తప్పించుగోవాలని, గత్యం తరంలేక, మర్యాదాతిక్రమణం అనికూడా చూడక, సాహసించి, నేను మీకీజాబు వ్రాశాను. మీ హృదయం నామీద ఉంటే ఆ సంగతి నాకు తెలియచెప్పి నన్ను చేపట్టండి. ఆలస్యం కూడదు. పరస్పరప్రేమగల హృదయాలకి విస్తారంమాటలు అనవసరం."

మా — చూశారండీ, ఆవిడ ఎంత అపూర్వమైన పన్నుగడ చేసిందో! ఆ చిన్నహృదయంలో ఇంత ప్రేమపన్నాగం ఉందని ఎవరనుకోగల్రు చెప్పండి.

వ — ఆవిణ్ణి నేను ఆరాధిస్తాను.

మా — సరేలెండి. మనవాడు వస్తున్నాడు. ఆగండి, లోపలికి పదండి. (R F కి నిష్క్రమిస్తారు.)

శా — (L F నించి కోపంగా వస్తూ గుండెబాదుకుంటూ) నేనువెళ్ళి రాజ్యంతో ఉత్తరం వలరాజు ఎదాన్ని కొట్టానని చెప్పాను. పూర్వంనించీ తనయజమానిమనన్ను రాజ్యంమీదే లగ్నంఅయి ఉండడంచేత, నేను అడ్డునిలవడంవల్ల మానేశాడు

గాని, లేకపోతే తనయజమాని ఈపాటికే రాజ్యాన్ని వివాహం చేసుకు ఉండేవాడనీ, ప్రస్తుతం అల్లాంటిఆశ వదలుకున్నాడనీ ఆ వారంగోకంగారు నాతో అన్న మాటలు కూడా రాజ్యంతో అన్నాను ఆ మాటలకి రాజ్యం సంతోషిస్తుందనుకుంటే గొల్లుమని ఏడుస్తూ, "అయ్యో! మీరెరగరండీ! మీరు మంచివారు, వాడు తుంటరి; మీరు అమాయికులు, వాడు నటుడు; మీరు జాలిపడుతున్నారు, వాడు గేలికొడుతున్నాడు; వాడు కుట్రదారు ఆరురోజుల్లో మనపెళ్ళని వాడికెల్లా తెలిసిందో, ఈ లోపల నన్ను లేవదీసుకుపోతాట్ట! నా గతేమిటి దేముడా" అంటూ గోగోలెట్టింది. అమ్మ వీణ్ణిఠగలెయ్యా! కుట్రలుపన్ని రాజ్యాన్ని లేవదీసుకుపోతాట్ట! వీణ్ణి ఎంజేస్తే పాపముంది! ఇక కాని కాని పోనిపోని అంటే లాభంలేదు. దీని అంతం చూసేదాకా వదిలిపెట్టను (R F కి నడుస్తాడు.) ఏయ్!

వ – (వచ్చి) ఏమండీ శ్రీవారు, మళ్ళీవచ్చారెందుకూ?

శా – తను దిక్కుమాలి పన్నమూలాన్ని.

వ – అదేమి స్వామీ అల్లాఅంటారూ?

శా – (హేళనగా) తమకి తెలుసు స్వామీ అదేమిటో! బుద్ధిలేదూ! పైకి తేనెమాటలా, లోపల దురుద్దేశాలా? ఎరుగుదువో ఎరగవో, నేను మర్యాదగా ఉన్నంతవరకే! కోపం వస్తే నీబాబునికూడా ఖాతరీ చెయ్యను. పోనీగాని, నీకు సిగ్గు లేదుటోయ్, పీటలమీది పెళ్ళికొడుకుని పడేసి, పిల్లని లేవదీసుకుపోడానికి కుట్రచేస్తున్నావుట!

వ — అయ్యోయ్యో ! ఈ వింతకథ మీకు చెప్పినవా రెవ రండీ, మహానుభావా !

శా — నీ అబద్ధానికి నా అబద్ధం ఎందుకూ ! రాజ్యమే చెప్పింది. నీకు సిగ్గు భిడియాలుంటే ఆవిడ హృదయం ఎటుందో నీకు స్పష్టం అయి ఉండాలంది. నా సంరక్షణలో ఉన్న తనకి నీ కుట్ర వంచన అంది. ఈ వంచనకంటె మరణం నయమంది. ఈ పరిస్థితి తప్పించకపోతే నలుగురూ నాలుగు మాటలూ నిన్నే అంటారంది.

వ — మీరు చెప్పేది యావత్తూ నిజమే అయితే, మీకూ నాకూ ఋణంచెల్లు. ఆవిడతీర్పు నాకు ఆజ్ఞ.

శా — ఏం నీకు అనుమానమా ? నేను నాటకం ఆడు తున్నా ననుకున్నావా ? నే అన్నమాటలు అక్షరాలా ఆవిడ బాధలో ఆవిడ అనేసినవే. నాతో రా, సాక్ష్యం ఇప్పిస్తాను. తరవాతేనా తప్పుదిద్దుకుందుగాని. త్వరగా, రా.

(L-F కి శానయ్య ముందునడవగా, వలరాజు వెనకాలే వెడతాడు.)

రంగం - 3

(C 2లేవాలి. LMనుంచి ముందు శానయ్యవచ్చి L B కి వెళ్లి, ఓ కుర్చీ తెచ్చి, L F దగ్గర కేసి వేసి, వచ్చిన వలరాజుని అందులో కూచోమంటాడు. అతడి కుడిపక్కని మరోకుర్చీమీద కూచుం

టాడు. 'రాజ్యం' అని పిలుస్తాడు. L B నుంచి రాజ్యం వచ్చి, దీర్ఘంతో 'ఓయ్' అని, వీళ్ళవెనకాల నిలబడుతుంది.)

రా — వా రెవరు ?

శా — మన శనిగ్రహం, వలరాజు.

రా — ఆయన్ని ఇక్కడికే తీసుగొచ్చారూ? నాబాధ చాలక, మీరుకుడా ఆయన్తో కలిశారా?

శా — ఛీ ఛీ అదికాదు.

రా — కాకపోతే, నాచేత ఆయన్ని ప్రేమింపచెయ్యడానికి ఆయనప్రజ్ఞ ప్రత్యక్షం చెయ్యడానికా ?

శా — (లేచి, రాజ్యంకేసిచూసి) ఛీ. అల్లా అపోహ పడకు. అతణ్ణి ఇక్కడికి ఎందుకు తోలుకొచ్చానంటే, నువ్వు నన్ను చెప్ప మన్నమాటలు నేవీడితో చెబితే, ఆమాటలన్నీ కాకీపిచ్చికా కథలకింద కట్టేసి వీడు చప్పరించేశాడు.

రా — నేను నాప్రేమ నిస్సందేహంగా మీతో చెప్పలేదూ ?

శా — చెప్పకేం, చెప్పావు. నేనూ నిశ్చేషంగా అంతా వీడి దగ్గిర వీకరెట్టాను. నమ్మడే, పీనుగూ! వీడిరోగం ఇల్లాఉందా అని, ఈడ్చుగు చక్కావచ్చాను.

రా — ఔర! నాచిత్తవృత్తి ఇంకా శంకించడమేనా ?

వ— అమ్మాయిగారూ! ఒకమాటవినండి. ఈపెద్దమనిషి మీ తరఫున చెప్పింది నాకు అద్భుతంగాఉంది. నేను వాస్తవంగానే శంకించాను. మీ చివరతీర్పు మళ్లీ ఓమాటు మీనోటంట విని పోదాం అని నే వచ్చాను.

రా — మీకు అల్లాంటితీర్పు అద్భుతంగా తోచిఉండకూడదు. అది సహజం. ఆయన మీతో చెప్పింది యథార్థం.

శా — విన్నావా? (అని కుర్చీలో కూర్చుని వలరాజుకేసి చూసి మీసందువ్వుతాడు.)

వ — చిత్తం.

రా — హృదయపూర్వకంగా నేను మాట్లాడేటప్పుడు, జనానికి తెలిసితీరాలి, జనం నన్ను నమ్మితీరాలి. ఇప్పుడు నాకర్మం రెండిందాల వచ్చింది. (చేతులతో కేటాయించి చూపిస్తూ) ఒక పక్షం నాకుగౌరవం, రెండవది అగౌరవం. ఇటు మన్ననా, అటూ నిరసనా. ఈవైపు భక్తిఅనురాగాలు, ఆవైపు భయద్వేషాలు. ఒకటి ఆనందదాయకం, రెండవది దుఃఖభాజనం. ఒకపక్షం నాకు జీవం, రెండోది మరణం! నే పడ్డబాధ చాలు. వీరిలో నాప్రేమసిద్ధి అయినవారు తక్కువవారైన నాద్వేషిని ఇక సాగనంపెయ్యాలి.

శా — (లేచి) నా చిట్టే! సాగనంపుతా.

రా — అదొక్కటే మార్గం, నాకు సౌఖ్యం కలిగించాలంటే.

శా — (మీసం దువ్వుతూ) నే చెబుతాగా!

రా — నోరులేనిదాన్ని రచ్చకెక్కిస్తున్నారు గదా!

శా — భయంలేదు, భయంలేదు. నే నేమీ అనుకోను. నీ చిక్కు అల్లావచ్చింది.

రా — నాహృదయంలో ఈవరకే నేను భర్తగా భావిస్తూన్న వ్యక్తి నన్ను క్షమించకపోతారా?

శా — క్షమించడం ఎంతసేపే, వెర్రిపిల్లా, నా హృదయానికి అలంకారమూ!

రా — ఇన్నెందుకు, తమప్రేమ తమరు సార్థకం చేసుగోవాలి గాని!

శా — ప్రేమ సార్థకమా? ఇదుగో (అని గాలిలో ముద్దు).

రా — అదిసరి. మరి ఆలస్యంలేకుండా వివాహం జరిగిపోతే, రెండో వాగ్ని స్మరించనే!

శా — ఓసి వెర్రిదానా! యావత్తూ బోధపడింది. నీబాధలు తీరాయి. నన్ను గురించి నువ్వు ఎంతకృశిస్తున్నావో తెలిసింది. చూడు నా తడాఖా.

వ — అమ్మాయిగారూ! నాకు తెలిసింది. బుద్ధివచ్చింది. (లేచి వినయంగా) మీచేత అంతగా ద్వేషింపబడేవ్యక్తి మీనుండి దూరంకావడానికి ఎంచెయ్యాలో ఆపని చేస్తాను.

శా — అదే నేనుకోరేది.

రా — అదే నేనూ కోరేది. (కళ్ళు మూసుగుని) ఆవ్యక్తిని నేను మనసారా ద్వేషిస్తాను, ఆవ్యక్తి అంటే నాకు భయం, జుగుప్స, ఏహ్యాం.

శా — అవునవును, రోత, డోకు, వాంతి.

రా — నే నిల్లా మాట్టాడ్డం మీకు కష్టంగా ఉందా?

శా — కష్టమా? నాకు పరమానందంగాఉంది. నీకేది అయిష్టమో ఆసంగతి నువ్వు చచ్చు తెగేసి స్పష్టంగా చెప్పేశావ

రా — ఇల్లాంటి ఒడుదుడుకు సందర్భాల్లో నావంటిది ఇంత కంటె స్పష్టంగా ఎల్లాచెప్పగలదు ?

వ — సెలవు. ఇక మూడు రోజుల్లో మీరు అంతగా ద్వేషించే వ్యక్తిని మీరు మరి చూడరులెండి.

రా — అల్లా జరగాలిగా ! దయచెయ్యండి మరి !

శా — ఎంత దురవస్థ వచ్చిందోయ్ నీకూ ! ఏ విషమో పుచ్చుకుంటాడుగావును !

వ — ఇక నేను కిక్కురు మనమండి. శ్రీమతి రాజ్యంగారు మీకూ నాకూ గూడా న్యాయం సెలవిచ్చారు. ఆవిడ సెలవు ప్రకారం నాపని మీద నే పోతాను. సెలవ్, సెలవ్! (అంటూ L F కి నిష్క్రమిస్తాడు.)

శా — వెర్రికుంక! ఎందుకొచ్చింది, లేనిపోని హైరానా, గొంతెమ్మ కోరికలూనూ ! తిన్నగా ఉండకూడదూ !—
రాజ్యం ! వాణ్ణి చూస్తే నాకు నిజంగా జాలివేస్తోంది !

రా — సింగినాదం. అతణ్ణి గురించి జాలి అవసరం లేదు.

శా — సరి యిక వాడు గతించాడు. మన కెందుకు గాని, నీ కోరిక ప్రకారం, మన వివాహం వెంటనే కానిద్దాం. వారం ఆలస్యంవద్దు. రేపే మనపెళ్ళి. పెళ్ళి చెయించేవాణ్ణితప్ప ఎవణ్ణీ పిలవను.

రా — రేపా ?

శా — అవును రేపే. తీరా పెళ్ళి అనే సరికి సిగ్గొచ్చి నువ్వు ్గా అంటున్నావుగాని, నీకు మనసులో ఎంత కుతూహలంగా

ఉందో నే నెరగనా ?

రా — కాని...

శా — అబ్బే, మరేమీలేదు. ముహూర్తానికి ఏర్పాట్లన్నీ చేసేస్తా. నువ్ లోపలికి నడు. (అని హడావిడిగా R M కి పోతాడు).

రా — (తనలో) హా ! దైవమా ! నాకు మరి దారి ఏమిటోగదా ! (L M కి నిష్క్రమిస్తుంది— తెర).

రంగం-4

(రాజ్యం ఎక్కడికో పనిమీద వెళ్ళడానికి సిద్ధమైనట్టు L M నించి రావాలి.)

రా- ఈ శానయ్యతో దిక్కుమాలి బలవంతపువివాహంకంటె నాకు మరణం శతవిధాల సుఖం అని తోస్తోంది. నాయందు తప్పు పట్టబోయేవాళ్ళు నా అవస్థచూసి నాపన్లకి నన్ను క్షమించాలి. కాలం జరిగిపోతోంది. రాత్రి వచ్చిపడుతోంది. నా అదృష్టం అంతా నేను వరించిన అతడి విశ్వాసంలో ఉంది.

శా — (R Mనించి గబగబావస్తూ) ఇదుగో రాజ్యం! వచ్చేశాను. రేపటికి సర్వం సన్నాహం చేశాను.

రా — (తనలో) అయ్యో ! వచ్చిపడ్డాడీ రాక్షసి !

శా — నువ్వేనా, ప్రేయసీ ! ఎక్కడికో బయల్దేరావ్ ఆలస్యంగా ! వంట్లో ఎల్లానోఉంది, ఇంట్లో విశ్రమిస్తానన్నావ్, రేపటి దాకా !

రా — అన్నాను, అంటేం?

శా — ఏం జరిగింది?

రా — ఏం జరిగిందా! (అని కంగారుపడి) చూశారా నా కంగారు! మీాయెదట ఏమిత్తుమాావణ చెప్పాగోనాలని సందేహిస్తున్నాను.

శా — చెప్పు చెప్పు చెప్పు, ఏమొచ్చిపడింది?

రా — పరమ రహస్యం.

శా — (శబ్దంచెయ్యకుండా) ఏమిటది?

రా — మా అక్క అయస్కాంతమే, నేను, ఇప్పుడు బయటికి బయల్దేరిన కారణం.

శా — ఔర తుంటరీ! ఎంజేసింది అయస్కాంతం?

రా — (నిమ్మళంగా అన్నట్టు సంజ్ఞచేసి) తన పన్నాగం ఏదో ఉందిట, నాగది తనకి కావాలని వచ్చి కూచుంది. నాకు బొత్తిగా ఇష్టంలేదు. ఆవిణ్ణి లోపలుంచి ఇల్లావచ్చాను.

శా — దాని పన్నాగం ఏమిటీ!

రా — మీారు నమ్ముతారో లేదో, మనం పేణ్ణోళ్లుకొట్టి సాగనంపామే ఆ ఘటం ఆ వరుణ్ణి మా అక్క ప్రేమిస్తోంది...

శా — వలరాజుగాణ్ణి!

రా — చచ్చేలాగ ప్రేమిస్తోంది. ఇంత దళసరి ప్రేమ ఎక్కడా చూాల్లేదు. అది ఎంత ఉపద్రప్ప్రేమాకాకపోతే మాాఅక్క ఈపాటప్పుడు ఇక్కడికి తన ప్రేమశోకన్నాలు నాదగ్గిర పెట్టడానికి వస్తుందా? అతడితో వివాహంకాకపోతే ఉరెట్టుగుని చచ్చి

పోతుందిట. ఏడాదినించి వీళ్ళప్రేమలు తీవ్రంగా సాగుతున్నా యిట. ముదరిగానాడే నిశ్చయించుగున్నారుట వివాహం!

శా — ఓరి దగుల్బాజీకుంక వల్లాజూ!

రా — ఈ రాత్రి నా కిటికీ పక్కసందులో అతణ్ణిచూస్తుందిట, అతడితో మాట్లాడుతుందిట. నామీాదకాదూ అతడు ప్రేమ వెనక చూపించాడూ, అందుకని, మా అక్క నా వేషంలో, నా చెప్పులు తొడుక్కుని, నా వయ్యారం స్వీకరించి, నాలాగే వెళ్ళి అతడికి కనిపిస్తానని కూచుంది. నా గొంతికలాగే పెట్టి మాట్లాడుతుందట కూడానూ!

శా — దీనికంతకీ నువ్వు ఆమోదించావా?

రా— ఆమోదిస్తానా? మండిపడ్డాను. మా అక్కకి గడ్డిపెట్టాను. నీకేనా నీతి చెడింది, మిణుగురుపురుగునా కలుస్తున్నావ్, దేవుడు నీకు నియమించిన నీ యజమానిని, హయగ్రీవంగారిని మోసపుచ్చడం ధర్మమా అన్నాను.

శా — నాణ్ణి మోసపుచ్చవలిసిందికే, నాకు ఎల్లాఉందీ, పండుగలా ఉంది.

రా — నేను కూడదని లక్షవిధాల చెప్పిచూశాను. మా అక్క ఏకగోల, ఏకవదుపు, ఏక ముత్తుగోడం, ఏకదొర్లిపోడం. పైగా చచ్చిపోతానని కూర్చుంది. నేను ఒప్పుగుని తీరవలి సొచ్చింది. ఈ పక్క ముసలమ్మ మంచిదంటూంటారే మీారు, ఆవిణ్ణి సాయంపడుకోడానికి పిలుద్దామని వెడుతున్నాను, మీారూ ఇంతలో వచ్చారు.

శా — ఈ రహస్యవన్నాగాలు నాకొంపలో నేను ఏమాత్రం ఒప్పను. మా అన్నకి తగ్గ బుద్ధి చెప్పడానికి ఒప్పుకోవలసిందే కాని, ఎవళ్ళైనా ఇది కనిపెట్టగలరు. మనం అనుమానం భరించగలమా — ఛీ తరిమెయ్ ఇంట్లోంచి ఈ పాపిష్టికిని...

రా — మీకింత కోపం కనపరిస్తే, మా అక్కకి మూర్ఛ వచ్చేస్తుంది తరవాత నన్ను అనుమానిస్తుంది క్షమించండి. అవతలకి అవిణ్ణి పంపేసేదాకా నిమ్మళించండి.

శా — సరే. బాగానే ఉంది. అల్లా కానీ.

రా — మీరు కొంచెం దాక్కోండి. దయుంచి అది వెళ్ళేటప్పుడు దాన్ని పలకరించకండి!

శా — సరే. నీమీదిమనసువల్ల దానిమీద కోపం చంపుకుంటున్నాను. మా హయగ్రీవాన్ని పిల్చుకొస్తాను. ఈ దృశ్యం వాడికి చూపిస్తే, దీనికి వాడు నవ్వుతాడో ఏమనుకుంటాడో చూడాలి!

రా — నామాట ఏమీ చెప్పకండి వారితో. సరే. నేను లోపల విశ్రమిస్తాను.

(అంటూ L M కి వెళ్ళి పక్క తెర దగ్గరికివచ్చి, శానయ్య చెవిఒగ్గి వింటూండగా, గట్టి గొంతికతో!

"అక్కయ్యా! నీకు ఆశాభంగం చెయ్యవలిసొచ్చింది. నువ్వన్నప్రకారం చెయ్యడం అసంభవం. నా మర్యాద నేను చూసుకోవాలిగదా. ఇదిగో, నా వేషం, నా జోడు! దయచెయ్! ఈపాటికి ఇంటికి నడు శీఘ్రంగా!"

(ఒకర్కొక్కటి రాజ్యం జోడుతో, రాజ్యం ముసుగుతో, తల పెట్టుకుని LM నించి మెల్లిగా RB కేసి మొహం కనపడకుండా పోతుంది.)

శా — అమ్మ! ఈ అయుస్కాంతం విరగడ అయిపోయిందిరా, బాబూ! మళ్ళీ మాయింటికి వస్తుందేమో ఇంటికి పైన తాళం వేస్తాను. (వేసి వచ్చి, RM కేసి పరకాయించి, RF కేసి చూసి,) ఏముంది తిన్నగా వలరాజు ఇంటికేసే దారెట్టి దగ్గరగుంగా నేవెళ్ళి మా హయగ్రీవాన్ని పిల్చుకొస్తాను మా ఇంటి చూసి మెచ్చుకుంటాడు.

(అని LF కి నిష్క్రమిస్తాడు.)

(RF ని కనకనడకలో ఒక అంగ వలరాజు వచ్చి RF దగ్గరనుంచున్న ముసుగుతో రహస్యంగా,)

వ — (ష్ష్ అని ధ్వనిచేసి) ఏయ్, రాజ్యం, ఇక్కడ! ఇటు! గట్టిగా మాట్లాడద్దంటావా! వివాహం ఏర్పాటు చెయ్యాలంటావా? అవశ్యం! వివాహం రేపు. నిర్భయంగా నాయింట్లో ఉండు.

(LF దగ్గరికి శానయ్య వస్తాడు.)

శానయ్య అయేది వాడి తాత అయేది వచ్చి నిన్ను ఇక్కణ్ణించి తీసికెళ్ళలేడు. శానయ్యని పొడిచేస్తాను. గుండె పిండికొట్టి అట్టు తిరగేస్తాను, రాజ్యం.

శా — వెర్రిపీనుగు రాజ్యం అనుకుంటున్నాడు. ఈ సిగ్గుమాలిన అయస్కాంతాన్ని నువ్వే పెళ్ళిచేసుగోవోయ్!

ఇది ఎవడికి కావాలీ! (వెనక్కి తిరిగి) గానా[illegible] [illegible] పెద్ద న్నయ్యా! నడవలేక వెనకబడ్డావ్! నీ ట్రైనింగ్ [illegible] చూద్దుగాని!

హా — (కళ్ళు నులుముకుంటూ) ఏమిటి శా... మూ? ఎందుకూ?

శా — రా, మరీ! గొప్ప తమాషా చూపిస్తాను, రా.

హా — తమాషా అంటె?

శా — అంటే శుభవర్తమానం, జయమంగళం.

హా — దేన్ని గురించి?

శా — మీా ఆయస్కాంతం ఎక్కడికి కెళ్ళింది?

హా — నీకెందుకూ? స్నేహితు లింటికి టీపార్టీకి వెళ్ళింది.

శా — అల్లానా? రా మరి. ఎవరింటికి టీపార్టీకి వెళ్ళిందో కళ్ళారా చూద్దుగాని!

హా — ఏమిటి నువ్వు చెప్ప దల్చింది?

శా — అనుమానాలూ, తాళాలూ, గడియలూ సుగుణాల్ని పెంచవని నాతో వాదించావు. దయవల్ల నెగ్గచ్చు, కరుకుతనం కూడదు, స్వాతంత్ర్యం అందరికీ ఇష్టం, తప్పులు ఒప్పుగో వాలంటూ పెద్దకబుర్లు చెప్పావు. అందువల్ల కలిగేఫలితం, సుగుణం చూద్దుగాని!

హా — ఏమిటీ ఉపన్యాసం?

శా — జయం, జయం అన్నగారికి! నువ్వే నీకొంప ముంచుగున్నావు! మన ట్రైనింగుల తేడా ప్రత్యక్షం అయింది. ఆ

యిద్దరుస్త్రీ[illegible]నూ ఒకరు జనాన్నించి తప్పొగున్నారు, ఇంకోరు జ[illegible] పోగొడుతున్నారు !

[illegible] సమస్య ఏమిటో నువ్వు విప్పిచెప్పాలి.

శా — సమస్య ఏమిటంటే, శ్రీయుత వలరాజు గారింట్లో పార్టీ, వలరాజు గారి ఇంట్లోకి ఆవిడ స్వయంగా, దయచేసింది. అక్కడ [illegible] చేసి దొరకబడుతుంది.

హా — ఎవరు ?

శా — అయస్కాంతం.

హా — వేళాకోళమా ?

శా — వేళాకోళమా ! .. వేళాకోళం అడ్డం వేళాకోళ మను కున్నావా ? [illegible] నీ అయస్కాంతం వలరాజుతో వెళ్ళి పోయిందోయ్ ! [illegible]కే వాళ్ళకి అగ్రిమెంటు జరిగిందిట.

హా — ఈ కథ నమ్మతగ్గది కాదు.

శా — [illegible] చూసినా నువ్వు నమ్మవు ! వృద్ధుడవ్ ! పో[illegible] ! [illegible] పళ్ళు వచ్చిపడ్డకొద్దీ నీ బుర్రగుంజు కొట్టుకు పోయి —

హా — [illegible] ! నన్ను ఇప్పుడు ఏంచెయ్య మంటావ్ ?

శా — [illegible] రా.

హా — [illegible]. అయస్కాంతం ఏదేనా దారితొక్కినా, నాతో [illegible] టుందా ? ఆవిడఇష్టం ఆవిడదే అని నేను లక్షమాట్లు ఆడితో చెప్పాను. నీ కథ నేను నమ్మను.

వ — (L F పైనుంచి తలమాత్రం కనపరచి) ఎవరువారు?

శా — నేను శానయ్యగారిని, వీడు మాఅన్నయ్య హాయ గ్రీవం, వయస్సు అరవై.

వ — అయినాసరే నేను తలుపుతియ్యను. నన్ను మీ గుదురు. నేను ఈ పిల్లని వివాహం చేసుగుంటాను. అంఢ. మీరు ఒప్పుగుని తీరాలి. అంతే. నే ప్రాణమేనా వదుల్తాను గాని, ఈ పిల్లని వదలను.

శా — వదలకోయ్ వదలకు. నీ పొరపాటు నీకు తెలిసిం తరవాత ఏడుస్తుగానిలే !

హా — ఆ పిల్ల అయస్కాంతమా ?

శా — ఊరుకో !

హా — మరీ !

శా — నోరుముయ్ !

హా — ముందు నాకీ సంగతి......

శా — అరే, ఏమిటాగోలా? నోరునొక్కుగుంటావా లేదా ?

వ — ఏమట జరపండి. రాజ్యం నాది, నేను రాజ్యం దాసుని. నేను తగనంటారా, రాజ్యానికి?

హా — తమ్ముడూ ! అతడు ' రాజ్యం ' అంటున్నాడే !

శా — దానికి చాలాగ్రంథం ఉందిలే. ముసిలి పీనుగువి నీకేం తెలును ! (పైకిచూసి) ఎమోయ్ ! అబ్బాయి ! గడ బిడ ఎందుకూ ! నీ దగ్గిరున్న పిల్లని నువ్వు వివాహం ఆడడానికి

మేం ఇద్దరం ఒప్పుగుంటున్నాం! ఏరా అన్నయ్యా, మనం ఒప్పుగోడంలేదూ!

వ — సరే (అని నిష్క్రమిస్తాడు).

హ — అభ్యంతరం ఏముంటుందీ? ఇంత పట్టింపు ఎందుకొచ్చిందీ అసలూ? కాని, అతడు రాజ్యం అంటాడు, నువ్వు అయస్కాంతం అంటావు!

శా — అయస్కాంతం అయితే మాత్రమేం, ఆవిడ స్వతంత్ర ప్రవర్తనగురించి నీకు ఏవిధమైన బాధా ఉండదని నువ్వు అంటావుగా!

హ — ఇప్పుడూ అంటాను.

శా — అయితే ఒప్పుగో! నేనూ ఒప్పుగుంటాను.

హ — సరే. ఏముటో మిథ్యగా ఉంది.

శా — ఈ మిథ్య క్షణంలో తేలిపోతుంది.

(అయస్కాంతం ఉనూరుమంటూ వస్తుంది.)

...న్నారు! (హయగ్రీవంతో) ఏమండీ

నాకు కోపంలేదు గాని, ఒక్కటి అడుగుతాను చెప్పు. ఎప్పుడూ నీ హృదయస్వాతంత్ర్యం నీదే అన్నానుకదా, నాకు తెలియకుండా, నాతో చెప్పకుండా, నువ్వు మరోరికి నీమనస్సు ఇచ్చేసెయ్యాలా, నా హృదయం నీకర్పించినందుకు ఇదా ఫలితం?

అ — మీా రనేది ఏముటో నాకు బోధ... ...నేను
ఎప్పుడూఉన్నట్టే ఉన్నాను గాని మారలేదు. ...
గల భావం ఎవ్వరూ మార్చలేరు. మీాకు నామీా... ...
ఉంటే, రేపు నన్ను వివాహం ఆడండి.

హా — తమ్ముడూ! మరి నువ్వు అల్లా ఎల్లా చె
నాశోటీ?

శా — అయితే, అయసాౄంతం! నువ్వు ఇల్లాతిరిగి వలరాజు ఇంట్లోంచి రాలేదూ? అతణ్ణి పెళ్లాడతానని సంవత్సరం కిందట అతడికి వాగ్దానం చెయ్యలేదూ? మీాకు అగ్రిమెంటు కాలే!

అ — అబద్ధాలు గుచ్చేత్తి ఎవరు నీతో చెప్పింది ఈ కట్టు కథలూ!

(R F నించి ముందు వలరాజూ, వెనకాల రాజ్యాం వస్తారు. L F కేసిఉన్న అయసాౄంతంకేసి రాజ్యాం వెడు తుంది. వలరాజు R F దగ్గిరే చేతులు మడిచి నుంచుం టాడు. L M దగ్గిర నోరు తెరుచుగుని శానయ్యా ఉంటాడు. M M కి L M కి మధ్య హాయగ్రీవం ఉంటాడు).

రా — అక్కా! నన్ను క్షమించు. నీపేరు నేను స్వతం త్రించి వాడుకున్నాను. అవసరం తొందరలో ... ...
గం నాకు తోచింది. గత్యంతరం కనిపించలేదు.

(శానయ్యతో) అయ్యా! నాహృదయం తమదికాదు. మీా హృదయానికి నేను తగనని నాకు తోచి నేను ఇల్లా చేశాను. మీా బాధ తప్పించుగున్నాను, ఒకర్ని నమ్ముకున్నాను.

ప — ఆ ఒకరు నే నయినందుకు ధన్యుణ్ణి.

హ — తమ్ముడూ! పాపం నువ్వు ఏమీ అనుకోకు! ఇల్లా వస్తూంటుంది. నీ ట్రైనింగే నీ కీ స్థితి తెచ్చింది. నీ కింత చిక్కొచ్చినా, ఎవ్వడికీ జాలేనా లేకుండా చేసుకున్నావు.

అ — రాజ్యం! నీ వర్ణనం, అభినందించ వలసిందో కాదో చెప్పలేనుగాని, నిందించ వలసిందిమాత్రం కాదు.

మా — (R F నించి కొంచెం వచ్చి) శాస్త్రయ్యగారు ముందుముందు రాగల సంబంధాల్లోకూడా ఇల్లానే చవటరకంగా తయారయే సూచన్లు కనిపిస్తున్నాయి. వారు భర్త ట్రెయినింగు పొందాలి.

హ — మా యింటికి రండి. శాస్త్రయ్యకి కోపం తగ్గుతుంది లెండి. (అంతా L F కి నిష్క్రమిస్తారు.)

శా — (కోపంగా) ఛీ! ఇంత స్వామిద్రోహమా? ఆ వ్యక్తిని నేను ఎంతనమ్మాను? ఛీ! ఈ జాతిని నమ్మకూడదు. అధమం ఇక్కణ్ణించేనా నమ్మకూడదు. ఇదుగో నా శపథం! నేను నాజన్మలో పెళ్లి ఏమాత్రం చేసుకోను! అదికాక, విల్లురాసేస్తాను. పెళ్ళనేది నాసంతానంలో ఎవ్వాళ్ళకీకూడా వల్లకాదని!

(అని R M కేసి లివిగా పోతాడు.)

సంపూర్ణం